

తెలంగాణ టుడే

ప్రతి వార్త సంచలనం



హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 290 బుధవారం 25 నవంబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-



ఎన్విడియా సీఈవోగా మళ్లీ హువాంగ్..
11 రోజుల్లోనే జెన్సన్ రీఎంట్రీ!

ట్రంప్ చైనా ట్రిప్ తర్వాత మార్పు

- భద్రతకు ముప్పు లేదన్న అమెరికా సర్కారు!
- విదేశీ నిధుల వ్యవహారంపై దర్యాప్తు యథాతథం
- ఎగుమతుల నియంత్రణకు కొత్త కమిటీ
- డిసెంబర్ 1, 2న హౌస్ కమిటీల ముందుకు

2

హైదరాబాద్‌లో బాంబు బెదిరింపు కేసు.. డిస్పోజబుల్ మెయిల్ ఐడీతో మెసేజ్


2

హైదరాబాద్‌లో బాంబ్ బెదిరింపు కలకలం కేసు విచారణలో పోలీసులు పురోగతి సాధించారు. కాచిగూడ రైల్వే స్టేషన్, ఒక ప్రముఖ హోటల్‌ను పేల్చివేస్తామంటూ లష్కరే తోయిబా పేరుతో వచ్చిన ఈమెయిల్‌పై పోలీసులు విచారణ ముమ్మరం చేశారు.



తెలంగాణ మహిళలకు చీరలు..



ఈ నెల 26న ప్రారంభించనున్న రేవంత్ రెడ్డి

- నవంబర్ 26న తెలంగాణలో ప్రారంభం కానున్న ఇందిరమ్మ చీరల పంపిణీ
- నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో పథకాన్ని ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి
- రేషన్ కార్డు కలిగిన 18 ఏళ్లు పైబడిన కోటి మంది మహిళలకు లబ్ధి

2



2

ఇందిరమ్మ టవర్స్ లబ్ధిదారులకు బంపర్ ఆఫర్

- నిర్మాణంలో జాప్యం జరిగితే నేరుగా ఫిర్యాదుకు చాన్స్
- నిర్లక్ష్యం వహించిన బిల్డర్లకు నోటీసులు, జరిమానా
- ఏడాదిలోపు అర్హులకుఇళ్లు అప్పగించేలా చర్యలు
- రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఉచితంగా రిజిస్ట్రేషన్



తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ మరింత పెరిగేలా గ్లోబల్ సమ్మిట్ : మంత్రి శ్రీధర్ బాబు

2

తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ మరింత పెరిగేలా గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నామని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. మంగళవారం భారత్ ఫ్యూచర్ సిటీలో మంత్రి పర్యటించారు.

సీఎం హోదాలో ఉండి అబద్ధాలు చెబితే నిజాలు అయిపోవు: హరీశ్ రావు



తెలంగాణలో వలసలకు కాంగ్రెస్‌యే కారణమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. తెలంగాణకు నీళ్లు ఎత్తిపోయమంటే రేవంత్ దుమ్మెత్తిపోస్తున్నారంటూ మండిపడ్డారు.

వివరాలు 2లో..

డ్రగ్స్ మహమ్మారితో దేశ ఉనికికే ముప్పు: కిషన్‌రెడ్డి


2

నషా ముక్త భరత్ కార్యక్రమానికి మంగళవారం హైదరాబాద్ వేదిక కానుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. డ్రగ్స్ మహమ్మారితో దేశ ఉనికికే ముప్పు అని హెచ్చరించారు.

హైదరాబాద్‌లో బాంబు బెదిరింపు కేసు.. డిస్పోజబుల్ మెయిల్ ఐడీతో మెసేజ్

భాగ్యనగరంలో బాంబ్ బెదిరింపు కలకలం కేసు విచారణలో పోలీసులు పురోగతి సాధించారు. కాచిగూడ రైల్వే స్టేషన్, ఒక ప్రముఖ హోటల్‌ను పేల్చివేస్తామంటూ లష్కరే తోయిబా పేరుతో వచ్చిన ఈమెయిల్‌పై పోలీసులు విచారణ ముమ్మరం చేశారు. డిస్పోజబుల్ మెయిల్ ఐడీ వాడి ఈ మెసేజ్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. తమ ఆచూకీ బయటపడకుండా ఉండేందుకు రిజిస్ట్రేషన్ అవసరం లేని తాత్కాలిక మెయిల్ ఐడీతో మెసేజ్ పంపినట్లు తెలుస్తోంది. లష్కరే తోయిబా పేరుతో వచ్చిన హెచ్చరికలపై సీపీ విచారణ చేపట్టారు. పోలీస్ కమిషనర్ అధికారిక మెయిల్‌కు నవంబర్ 21న సాయంత్రం 7:13 గంటలకు బెదిరింపు మెయిల్ వచ్చిన విషయం తెలిసిందే. భారత సైన్యం చేతిలో తమ కమాండర్లు హతమైనందుకు ప్రతీకారంగా దాడులు చేస్తామని.. ముంబై తరహాలు దారులకు పాల్పడతామంటూ మెయిల్‌లో హెచ్చరించారు. ఈ క్రమంలో బెదిరింపు మెయిల్‌పై సైబర్ క్రైమ్ పోలీసులు విచారణ ప్రారంభించారు. వీపీఎన్ ఐపీ అడ్రస్ ఆధారంగా నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ముందుజాగ్రత్త చర్యగా రైల్వే స్టేషన్లు, రద్దీ ప్రాంతాల్లో పోలీసు యంత్రాంగం నిఘా పెంచింది.

తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ మరింత పెరిగేలా గ్లోబల్ సమ్మిట్ : మంత్రి శ్రీధర్ బాబు

తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ మరింత పెరిగేలా గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నామని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. మంగళవారం భారత్ ఫ్యూచర్ సిటీలో మంత్రి పర్యటించారు. ఈ సమ్మిట్ ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు.
ప్రధాన వేదిక, ఎక్స్ పో జోన్, సెక్యూరిటీ, ట్రాఫిక్ నియంత్రణ, కనెక్టివిటీ, అతిథులకు వసతులు, తదితర అంశాలపై ప్రత్యేకంగా మంత్రి సమీక్షించారు. సదస్సు గడువు సమీపిస్తున్నందున పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోపు ఆయా పనులను పూర్తి చేసేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్లాలని సూచించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు.

తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌కు ప్రతిష్మాత్మక వేదిక...

గ్లోబల్ సమ్మిట్ తెలంగాణకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చే కీలక కార్యక్రమ మని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఈ వేదిక ద్వారా రాష్ట్రంలోని పెట్టుబడి అవకాశాలు, అభివృద్ధి ప్రణాళికలు, పారిశ్రామిక అనుకూల వాతావరణం, సాంకేతిక పురోగతిని ప్రపంచా నికి పరిచయం చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. అందువల్ల సమ్మిట్ నిర్వహణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ప్రతి ఏర్పాటును అత్యంత నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సమ్మిట్ విజయ వంతం కావడంతో పాటు తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ మరింత పెరిగేలా సమష్టి కృషి చేయాలని మంత్రి దిశానిర్దేశం చేశారు.

డ్రగ్స్ మహమ్మారితో దేశ ఉనికికే ముప్పు: కిషన్‌రెడ్డి

నషా ముక్త భరత్ కార్యక్రమానికి మంగళవారం హైదరాబాద్ వేదిక కానుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. డ్రగ్స్ మహమ్మారితో దేశ ఉనికికే ముప్పు అని హెచ్చరించారు. దేశంలో డ్రగ్స్ ఫ్రీ ఉండటానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. రాజకీయాల గురించి తర్వాత మాట్లాడుదామని తెలిపారు. ఈరోజు (మంగళవారం) ఏబీఎన్ ఆంధ్రజ్యోతి మీడియాతో కిషన్‌రెడ్డి ప్రత్యేకంగా మాట్లాడారు.

డ్రగ్స్ తీసుకున్న వారిపై కఠినంగా ఉండాలి.. దేశ ప్రజల ఉనికితో కూడిన సమస్య ఇదని కిషన్‌రెడ్డి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన కార్యక్రమం కాదని.. ప్రతి పౌరుని బాధ్యత అని తెలిపారు. డ్రగ్స్ మహమ్మారిన పడి పంజాబ్ రాష్ట్రం ఉనికి కోల్పోయే పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో డ్రగ్స్ తీసుకున్న వారిపై కఠినంగా ఉంటామని చెప్పారని అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా డ్రగ్స్‌పై పోరాడాలని తెలిపారు. రాజకీయాలు పక్కన పెట్టి డ్రగ్స్ రహిత హైదరాబాద్, డ్రగ్స్ రహిత తెలంగాణ, డ్రగ్స్ రహిత దేశాన్ని నిర్మించుకుందామని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు.

గోదావరి పుష్కరాలు-2027: లోగో, ట్యాగ్‌లైన్ పోటీలు ప్రారంభం, బహుమతుల వివరాలివే

గోదావరి పుష్కరాలు-2027ను కుంభమేళా స్థాయిలో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం భారీ సన్నాహాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా పుష్కరాల విశిష్టతను చాటే అధికారిక లోగో.. ఆకర్షణీయమైన ట్యాగ్‌లైన్ రూపకల్పన కోసం ప్రత్యేక పోటీలను ప్రకటించింది. హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్‌లోని జేఎన్ఏఎఫ్ఏ విశ్వవిద్యాలయంలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌లతో పాటు పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డి ఈ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక వర్క్‌షాప్‌లో విద్యార్థులు, అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన ఉత్తమ డిజైనర్లకు ప్రభుత్వం ఆకర్షణీయమైన నగదు పురస్కారాలను ప్రకటించింది. మొదటి బహుమతి కింద రూ.1 లక్ష, రెండో బహుమతిగా రూ.50 వేలు, మూడో బహుమతిగా రూ.25 వేలు అందజేయనున్నారు. కళాకారులు, విద్యార్థులు, డిజైనర్లతో పాటు సాధారణ ప్రజలు సైతం ఈ పోటీల్లో పాల్గొనవచ్చు. ఆసక్తి ఉన్నవారు తమ ఎంట్రీలను ఈ నెల 30వ తేదీలోపు godavaripushkaralutg@gmail.com అనే ఈమెయిల్‌కు పంపాల్సి ఉంటుంది. తెలంగాణ సంస్కృతి, గోదావరి నది పవిత్రత, ఆధ్యాత్మిక వైభవం ఉట్టిపడేలా లోగో, ట్యాగ్‌లైన్‌లను తీర్చిదిద్దాలని నిపుణులు సూచించారు. ఎంపికైన లోగో, ట్యాగ్‌లైన్‌ను పుష్కరాల ప్రచారంలో అధికారికంగా విస్తృతంగా వినియోగించనున్నారు.(పన్నెండేళ్లకు ఒకసారి వచ్చే ఈ పవిత్ర పుష్కరాలకు దేశవిదేశాల నుంచి కోట్లాది మంది భక్తులు తరలిరానున్నారు. బాసర, ధర్మపురి, కాళేశ్వరం, భద్రాచలం, కోటిలింగాల వంటి ప్రధాన పుణ్యక్షేత్రాలతో పాటు తీర ప్రాంతాల్లోని ఘాట్ల ఆధునికీకరణ, విస్తరణ పనులపై ప్రభుత్వం ఇప్పటి నుంచే కసరత్తు మొదలుపెట్టింది. రవాణా, పారిశుద్ధ్యం, భద్రతా ఏర్పాట్లను పకడ్బందీగా సమన్వయం చేస్తూ, పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ రహిత పుష్కరాలుగా నిర్వహించేందుకు ప్రత్యేక కార్యాచరణను రూపొందిస్తోంది.

ఎన్విడియా సీఈవోగా మళ్లీ హువాంగ్.. 11 రోజుల్లోనే జెన్సన్ రీఎంట్రీ!

ఏఐ చిప్ల తయారీ కంపెనీ ఎన్విడియా బోర్డు సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. కంపెనీ ప్రెసిడెంట్, సీఈఓ పదవి నుంచి జెన్సెన్ హువాంగ్ను తొలగించిన రెండు వారాల లోపే, ఆయన్ని తిరిగి నియమించింది. అమెరికా ప్రభుత్వం మద్దతు తెలపడంతో బోర్డు ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. హువాంగ్ రీఎంట్రీ వార్తలతో స్టాక్ మార్కెట్లో ఎన్విడియా షేర్లు ఏకంగా 34 శాతానికి పైగా ఎగిశాయి. హువాంగ్తో పలు దఫాలుగా చర్చించిన తర్వాత, కంపెనీని నడిపించడానికి ఆయనే సరైన వ్యక్తి అని బోర్డు చైర్మన్ హార్వే . జోన్స్ పేర్కొన్నారు. తాత్కాలిక సీఈఓగా బాధ్యతలు నిర్వర్తించిన కొలెట్ క్రెస్ తిరిగి సీఎఫ్ఎగా కొనసాగుతారు.
ఎన్విడియాకు తిరిగి నాయకత్వం వహించడం గౌరవంగా ఉందని హువాంగ్ ఆనందం వ్యక్తం చేశారు. ఆయన తిరిగి సీఈఓగా తీసుకోవడం సరైన నిర్ణయమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం 'ట్రూత్ సోషల్' వేదికగా స్వాగతించారు.
జెన్సన్ హువాంగ్ చట్టవిరుద్ధమైన పనులు చేశారనడానికి ఆధారాలు లేవని స్పష్టం చేశారు.
హువాంగ్ను లక్ష్యంగా చేసుకుని విదేశీ గూఢచార సంస్థలు పనిచేశాయన్న ఆరోపణలపై స్వతంత్ర డైరెక్టర్ల కమిటీ విచారణ కొనసాగుతుందని ఎన్విడియా తెలిపింది. అలాగే, అమెరికా ఎగుమతి నిబంధనలు, నేషనల్ సెక్యూరిటీ అంశాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడంతో పాటు, కొత్తగా చీఫ్ కంప్లయన్స్ ఆఫీసర్ను నియమిస్తున్నట్లు వెల్లడించింది.
సింగపూర్‌కు చెందిన 'మెగాస్పీడ్' సంస్థ మాజీ ఎగ్జిక్యూటివ్ అలిస్ హువాంగ్తో సహా పలువురితో జెన్సెన్కు వివాహేతర సంబంధాలు ఉన్నాయన్న వార్తలు రావడం, అలిస్కు చైనా గూఢచార సంస్థలతో సంబంధాలు ఉన్నాయని ఆరోపణలు రావడంతో ఈనెల 12న హువాంగ్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే.

ట్రంప్ చైనా ట్రిప్ తర్వాత మార్పు..

"హువాంగ్ సారీ చెప్పి, తిరిగి ఎన్విడియా సీఈఓగా వెళ్లాలని నేను కోరుకుంటున్నాను. ఆయన వల్లే అమెరికా ఇతర దేశాల కంటే 10 ఏళ్లు ముందుంది" అంటూ చైనా నుంచి వచ్చిన తర్వాత ట్రంప్ ఓపెన్‌గా మద్దతు పలికారు.
అంతకుముందు వరకు హువాంగ్ను తిరిగి తీసుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పిన ఎన్విడియా బోర్డు, యూ-టర్న్ తీసుకోవాల్సి వచ్చింది. చైనాకు ఎన్విడియా చిప్ల ఎగుమతిపై హువాంగ్ మొదటి నుంచీ సానుకూలంగా ఉన్నారు.

తెలంగాణ మహిళలకు చిలకపచ్చ చీరలు.. ఈ నెల 26న ప్రారంభించనున్న రేవంత్ రెడ్డి

రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన మహిళలకు 'ఇందిరమ్మ చీరల' పంపిణీ చేపట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. రాజ్యాంగ దినోత్సవమైన నవంబర్ 26న నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు.
'ఇందిరా మహిళా శక్తి' పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు కోటి మంది మహిళలకు రామచిలుక రంగు (ప్యారెట్ గ్రీన్) చీరలను అందించనున్నారు. ఆహార భద్రత లేదా రేషన్ కార్డు కలిగిన కుటుంబాల్లోని 18 ఏళ్లకు పైబడిన మహిళలను ఈ పథకానికి లబ్ధిదారులుగా ప్రభుత్వం ఎంపిక చేసింది. ఇందులో గ్రామీణ ప్రాంతాలకు చెందిన 65 లక్షల మంది, పట్టణ ప్రాంతాలకు చెందిన 35 లక్షల మంది మహిళలు ఉన్నారు. మొత్తం కోటి చీరల్లో 6.30 మీటర్ల పొడవు కలిగిన పాలిస్టర్ చీరలు 95 లక్షలు కాగా, 9 మీటర్ల పొడవు ఉండే పాలీ-కాటన్ చీరలు 5 లక్షలు ఉన్నాయి. స్థానిక చేనేత రంగాన్ని ప్రోత్సహించడంతో పాటు సిరిసిల్ల తదితర ప్రాంతాల్లోని నేత కార్మికులకు చేతినిండా పని కల్పించే ఉద్దేశంతో ఈ చీరల తయారీ బాధ్యతలను వారికి అప్పగించారు.
ఈ పంపిణీ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రత్యేక మొబైల్ యాప్‌ను వినియోగిస్తున్నారు.
అర్హులైన మహిళలు తమ గ్రామాలు, వార్డుల్లోని పంపిణీ కేంద్రాల వద్ద రేషన్ కార్డు, ఆధార్ వివరాలను సమర్పించి చీరలను తీసుకోవచ్చు.
వాస్తవానికి ఈ కార్యక్రమాన్ని నవంబర్ 19న ప్రారంభించాలని తొలుత నిర్ణయించినప్పటికీ, అనివార్య కారణాలతో నవంబర్ 26కు రీషెడ్యూల్ చేశారు. జిల్లా కలెక్టర్లు, జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రుల పర్యవేక్షణలో ఈ పంపిణీ ప్రక్రియ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగనుంది.

ఉచితంగా రిజిస్ట్రేషన్

హైదరాబాద్లో పేదలకు సొంతిళ్లు అందించే లక్ష్యంలో భాగంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్స్ ద్వారా ఒక్కో లబ్ధి దారుడికి సుమారు రూ.50 నుంచి రూ.60 లక్షల విలువైన ఆస్తిని అందించడంతో పాటు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వనున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటిం చారు.
సామాన్యుల సొంతింటి కలను సాకారం చేసే దిశగా అడుగులు వేస్తున్నామని, ఈ క్రమంలో ఇందిరమ్మ టవర్స్ను తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (టీజీ రెరా)లో రిజి స్ట్రేషన్ పూర్తి కావడం ఒక కీలక ముందడుగు అని పేర్కొన్నారు. ఒక ప్రభుత్వ గృహ నిర్మాణ ప్రాజెక్టు తొలిసారిగా రెరాలో నమోదు కావడం ప్రజాప్రభు త్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని మంత్రి ఇవాళ 'ఎక్స్' వేదికగా తెలిపారు.

ప్రతి దశలోనూ పారదర్శకత..

ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నాయకత్వంలో లబ్ధిదారుల ఎంపిక నుంచి ఇళ్లు అప్పగించే వరకు ప్రతి దశలోనూ పార దర్శకత, జవాబుదారీతనంతో ముందుకు సాగుతున్నామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. శంకుస్థాపన జరిగిన ఏడాదిలోపు టవర్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లు అప్పగిస్తామని చెప్పారు. రెరాలో రిజిస్ట్రేషన్ కావడం వల్ల నిర్మాణంలో జాప్యం జరిగినా, నిబంధనలను ఉల్లంఘించినా లబ్ధిదారులు నేరుగా రెరాకు ఫిర్యాదు చేసే అవకాశం లభిం చిందన్నారు. ఫిర్యాదు అందితే బిల్డర్లకు నోటీసులు జారీ చేయడంతో పాటు, సంతృప్తికరమైన వివరణ లేకపోతే జరిమానా విధించే అవకాశం ఉంటుందని తెలిపారు.

ప్రాజెక్టు ముఖ్యాంశాలు ఇవే....

క్యూఆర్ పరిధిలోని 26 నియోజక వర్గాల్లో ఇందిరమ్మ టవర్లు నిర్మిస్తుం డగా, ఇప్పటికే 16 నియోజకవర్గాల్లో పనులు ప్రారంభమయ్యాయి. ఒక్కో నియోజకవర్గంలో నాలుగు టవర్ల చొప్పున, ఒక్కో టవర్లో 120 ఫ్లాట్లు కలిపి మొత్తం 480 ఫ్లాట్లు నిర్మిస్తు న్నారు. ఒక్కో ఫ్లాట్ నిర్మాణానికి రూ.11 లక్షలు ఖర్చవుతుండగా, ప్రభుత్వం రూ.5 లక్షలు సబ్సిడీగా ఇస్తోంది. మిగతా రూ.6 లక్షలను లబ్ధిదారులు నాలుగు నాలుగు విడతల్లో చెల్లించాల్సి ఉంటుంది. పారదర్శకత కోసం ప్రతి నియోజకవర్గానికి హౌసింగ్బోర్డు, బిల్డర్, లబ్ధిదారుల పేర్లతో మూడు ప్రత్యేక ఎస్క్రో బ్యాంకు ఖాతాలను తెరిచారు. పనుల పురోగతిని బట్టి బిల్డర్లకు నిధులు విడుదల చేస్తారు. ఇందిరమ్మ టవర్స్ ప్రాజెక్టులకు రెరా అనుమతి పత్రాలను సోమవారం రెరా ఛైర్మన్ శ్రీనివాసరాజు నుంచి హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ వీపీ గౌతమ్ అందుకున్నారు.

సీఎం హోదాలో ఉండి అబద్ధాలు చెబితే నిజాలు అయిపోవు: హరీశ్ రావు

- పల్నాడు వాటర్ గ్రిడ్ అంశంపై రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు
- ప్రాజెక్టు వివాదంలో ప్రభుత్వం వెనుకటి తేదీతో లేఖలు రాసిందన్న మాజీ మంత్రి హరీశ్ రావు
- చేతకానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకు నోరు లేపుతున్నారని విమర్శ

నాగార్జునసాగర్ రిజర్వాయర్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న పల్నాడు వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ అంశంలో తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య రాజకీయ వివాదం తీవ్రరూపం దాల్చింది. ఈ ప్రాజెక్టు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడ్డంగా దొరికిపోయి, తప్పించుకునేందుకు ఎదురుదాడి చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఆరోపించారు. పల్నాడు ప్రాజెక్టు టెండర్ల వ్యవహారాన్ని పత్రికలు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బయటపెట్టిన తర్వాతనే రేవంత్ ప్రభుత్వం బ్యాక్ డేట్‌తో ఉత్తరాలు రాసిందని హరీశ్ రావు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు 2025 జనవరి 24నే టెండర్లు పిలిచారని, అప్పుడే ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని ఆయన ప్రశ్నించారు. నీటిపారుదల శాఖ మంత్రి సొంత జిల్లాలో ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి సోయి లేదని, తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకు గొంతు పెంచితే సరిపోదని ఆయన మండిపడ్డారు. మరోవైపు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వివాదంపై స్పందిస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వమే దీనికి బాధ్యత వహించాలని తెలిపారు. 2022 ఫిబ్రవరి 16న నాటి వైఎస్ జగన్ ప్రభుత్వం జీవో నెం. 56 జారీ చేసినప్పుడు కేసీఆర్ ప్రభుత్వం ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయలేదని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఈ విషయాన్ని గుర్తించి, కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ), కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి ప్రాజెక్ట్ పనులను అడ్డుకునే ప్రయత్నం చేశామని సీఎం వివరించారు. ఇదే సమయంలో, ఆంధ్రప్రదేశ్ అధికారులు స్పందిస్తూ.. కేటాయించిన వాటా నుంచే 1.865 టీఎంసీల తాగునీటిని తీసుకుంటున్నామని, దీనికి కొత్త అనుమతులు అవసరం లేదని స్పష్టం చేస్తున్నారు.

హింస వీడండి, జనజీవనంలో కలవండి: మావోయిస్టు అగ్రనేతలకు డీజీపీ పిలుపు

ఇంకా లొంగిపోని మావోయిస్టు పార్టీ అగ్ర నాయకులు హింసను వీడి, జనజీవన స్రవంతిలో కలవాలని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి సహా మరో ఇద్దరు కీలక నేతలు ఆయుధాలు వీడి సాధారణ జీవితం గడపాలని ఆయన కోరారు. డీజీపీ కార్యాలయంలో లొంగిపోయిన మావోయిస్టులకు సోమవారం ఆర్థిక సాయం పంపిణీ చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా లొంగిపోయిన 214 మంది మావోయిస్టులకు రూ. 5.59 కోట్ల విలువైన ఆర్థిక సాయం, రివార్డులకు సంబంధించిన చెక్కులను డీజీపీ అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పునరావాస పథకం లో భాగంగా వారికి ఆర్థిక సహాయం, వైద్యం, ఇళ్లు, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన వివరించారు.

సంపాదకీయం

తెలుగు కథకు అత్తరులద్దిన సత్యాగ్ని



ముస్లిం జీవితాన్ని తెలుగు కథల్లోకి అత్తరులా ఒంపినవాడు షేక్ హుసేన్ సత్యాగ్ని. 83 ఏళ్ల వయసులో కడపలోని తన స్వగృహంలో నవంబరు 16న ఆయన కన్నుమూశారు 1989లో 'పాచికలు' అనే ముస్లిం కథల సంకలనం వేయకముందే పీడిత, తాడిత ప్రజల గొంతును తన కథల్లో వినిపించారు. మొదటి కథ 'నూరు రూపాయలు' 1985లో ప్రచురి తమైంది. వరుసగా నాలుగేళ్లలో రాసిన కథలతో 1988లో 'అగ్ని సరస్సు' పేరుతో సంకలనం తీసుకొచ్చారు. కడపలో జరిగిన ఈ పుస్తకం ఆవిష్కరణకు ఆనాటి ప్రసిద్ధ కథకులు వల్లంపాటి వెంకటసుబ్బయ్య, మధురాంతకం రాజారాం హాజరయ్యారు. 'అగ్ని సరస్సు' సంకలనంలో 'వినిపించని ఏడుపులు' కథలో పరోక్షంగా ముస్లిం జీవితం ఉంటుంది. దాన్ని చూసేనేమో వల్లంపాటి వెంకటసుబ్బయ్య 'సత్యాగ్నీ.. నువ్వు ముస్లిం జీవితాలను కూడా కథలుగా రాయాలి' అన్నారట. ఆ మాట పట్టుకుని షేక్ హుసేన్ సత్యాగ్ని ఏడాది తిరగకుండానే ఏడు ముస్లిం జీవిత కథలతో 'పాచికలు' పుస్తకం రాశారు.సత్యాగ్ని స్త్రీ పక్షపాతి. ముస్లిం, ముస్లిమేతర సమాజమని కాకుండా, ప్రధానంగా స్త్రీ అణచివేత కేంద్రంగా అనేక కథలు రాశారు. కడప బుగ్గవంక ఒడ్డునున్న కంపచెట్లే స్థావరంగా చేసుకుని శరీరాన్ని అమ్ముకుంటున్న ఓ అభాగ్యురాలి దీనగాథను ఆయన తొలికథ 'నూరు రూపాయలు'లో వివరించారు. అలాగే తలాఖ్ సంప్రదాయాన్ని దుర్వినియోగం చేస్తున్న ముస్లిం పురుషుల వల్ల స్త్రీలు ఎదుర్కొంటున్న బాధలను 'పాచికలు' కథలో వివరించారు. కడప దగ్గర్లోని రాయలపంతులపల్లెలో 1943లో పుట్టిన షేక్ హుసేన్ కలం పేరు 'సత్యాగ్ని'. సరస్వతీ పుత్ర పుట్టపర్తి నారాయణాచార్యుల వారి శిష్యుల్లో షేక్ హుసేన్ ఒకరు. సంప్రదాయ సాహిత్యాన్ని ఎంతో ఇష్టపడే హుసేన్ మొదటగా ముత్యాల సరాలు ఛందస్సులో 'భగ్న వీణ' గేయకావ్యం రాశారు. అయితే ముస్లిం పేరైనందువల్ల సాహిత్యరంగంలో ఆదరణ తక్కువ ఉంటుందేమోనని పుట్టపర్తి వారే స్వయంగా 'సత్యాగ్ని' అని కలం పేరు సూచించినట్టు షేక్ హుసేన్ చెబుతారు.షేక్ హుసేన్ చాలాకాలం విద్యార్థి నాయకుడిగా, కార్మిక నాయకుడిగా ఉండటం వల్ల వ్యవస్థలోని అనేక లోపాలను బాగా పట్టుకోగలిగారు. ముఖ్యంగా పోలీస్ వ్యవస్థలోని డొల్లతనాన్ని, చట్టం చేసే విచిత్రాలను ఆయన కథల్లో వివరించారు. 'వినిపించని ఏడుపులు, దొంగలు, నూరు రూపాయలు...' వంటి కథల్లోని పోలీస్ పాత్రలే ఇందుకు ఉదాహరణలు.హుసేన్ ఏం రాసినా తన జీవితంలో లేనిదీ, చూడనిదీ రాయలేదు. కల్పిత కథలకు ఆయన ఆమడ దూరం. చూసింది చూసినట్టు చక్కటి భాషా పటిమతో కళ్లకు కట్టినట్టు రాయడం ఈయన శైలిలోని ప్రత్యేకత. ముస్లిం మైనార్టీ కథ రాస్తే ఆ వాతావరణానికి తగ్గ భాష రాయడం, ఆధిపత్య భావజాలానికి సంబంధించిన కథ రాస్తే దానికి తగ్గ వాతావరణాన్ని, భాషను సృష్టించడం ఈయనకు వెన్నతో పెట్టిన విద్య. అందుకే రాయలసీమ కథల మాస్టారు కేతు విశ్వనాథరెడ్డి ఈయన గురించి చెబుతూ 'అలవోకగా కథానికా తత్వం అలవర్చుకున్నవాడు' అన్నారు. షేక్ హుసేన్ సత్యాగ్ని రాజకీయాల్లో చేరి, అక్కడా రాణించారు. కడప జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన తొలి మైనార్టీ నాయకుడాయన. రెండుమార్లు ఎమ్మెల్సీగా పనిచేశారు. ఎనభై ఏళ్లు పైబడ్డాక కూడా అక్షర సేద్యం చేశారు. మలిదశలో ఆయన వెలువరించిన 'సత్యాగ్ని కథలు' (2015), 'దివార్' (2022) కథా సంకలనాలే అందుకు సాక్ష్యం. 'సత్యాగ్ని' కథల పుస్తకంలో ఉన్న 'కుచేలుడు', 'గడ్డిపరకలు', 'స్వాతంత్ర్య సమరయోధుడు' వంటి కథలు ఆయన రాజకీయ జీవితంలోని అనుభవాలకు దర్పణం. 'దివార్'లో ప్రశ్నించే స్త్రీల కథలు కనిపిస్తాయి. ఇష్టం లేని పెళ్లిని 'ఖబుల్ నహీ' అంటూ పెళ్లి మండపంలోనే అరిచిచెప్పే స్త్రీ పాత్ర 'నిఖా' కథలో కనిపిస్తుంది. వేధింపులకు గురిచేసే అత్త, మొగుడిపై తిరుగుబాటు చేసి న్యాయ పోరాటంలో విజయం సాధించే స్త్రీ పాత్ర 'బాంది' కథలో కనిపిస్తుంది. టైటిల్ కథ 'దివార్'లో పెద్దవాళ్లను ఎదిరించి ఒక ముస్లిం స్త్రీ-- దూదేకుల అబ్బాయిని పెళ్లి చేసుకుంటుంది. ఇవన్నీ ఈనాటి ముస్లిం మహిళల చైతన్యాన్ని చూపిస్తున్నాయి. హుసేన్ సత్యాగ్ని రాజకీయాల్లోకి రాకముందు పాత్రికేయుడిగా పనిచేశారు. సినిమాల మీద ఆసక్తితో కొద్దికాలం చెన్నైలో గడిపారు. నాటకాల మీద పిచ్చితో 'మజ్నూష' నాటకం రాసి, ప్రదర్శించి నటుడిగా కూడా ప్రశంసలు అందుకున్నారు. తాను రాసిన పాటలతో 'సత్యాగ్ని గీతాలు' పేరిట పుస్తకాన్ని వెలువరించారు. తెలుగు కథలో ప్రభావవంతంగా ముస్లిం జీవితాన్ని ప్రవేశపెట్టారు కాబట్టి చాలామంది ఆయన్ను తొలి తెలుగు ముస్లిం మైనార్టీ కథకుడుగానే గుర్తిస్తారు కానీ, ఆయన అంతకుమించి సేవలందించారు. పౌర సమాజం ఆయన్ను ఆ దిశగా కూడా గుర్తుపెట్టుకోవాల్సి ఉంటుంది. సత్యాగ్నికి నివాళి.

పెరుగుతున్న 'ప్రచ్ఛన్న' నిరుద్యోగం

ఇండియా వంటి దేశాలలో నిరుద్యోగం లెక్కల్లో కనిపించే దానికన్నా ఎక్కువగా,ప్రచ్ఛన్నంగా అంటే పైకి కనిపించకుండా ఉండే విధంగా– విస్తరించి వుంటుందని అభివృద్ధి గురించి చర్చించే ఆర్థికశాస్త్రం ప్రాథమికంగా పరిగణిస్తుంది. దీనికి కారణం ఏమిటి? ఇండియా వంటి మూడవ ప్రపంచ దేశాలలో చిన్న కమతాల వ్యవసాయం,కుటీర లేదా గృహ పరిశ్రమలు గణనీయంగా ఉంటాయి.

వీటిలో కుటుంబ సభ్యులందరూ పని చేస్తారు.ఈ కుటుంబాలకు చెందినవారు ఇతరత్రా ఉద్యోగాలకు కావలసిన విద్యా,సాంకేతిక అర్హతలు సంపాదించుకున్నా చాలామందికి అటువంటి ఉద్యోగాలు దొరకవు. అటువంటివారు తమ కుటుంబం పైనే ఆధారపడవలసి వస్తుంది.

ఆ పరిస్థితుల్లో వారు కూడా తమ కుటుంబానికి సంబంధించిన వ్యవసాయ పనుల్లోనో,కుటీర పరిశ్రమ పనుల్లోనో పాలుపంచుకుంటారు.

ఒకవేళ జీతానికి పనులు ఎక్కడైనా దొరికితే ఇటువంటివారు ఆ పనుల్లోనే కుదురుకోడానికి సిద్ధంగా ఉంటారు.

అటువంటి పని ఏదీ దొరకనందువల్లే వాళ్లు కుటుంబ పనుల్లో నిమగ్నమవుతున్నారు.

ఒకవేళ బయట పనులు దొరికితే ఇటువంటి వారిని ఆ పనుల్లోకి పంపడానికి కుటుంబ సభ్యులు కూడా సుముఖంగానే ఉంటారు.

'వేన్నీళ్లకు చన్నీళ్లు' లాగా బయట పని నుంచి వచ్చే ఆదాయం తమ కుటుంబానికి తోడవుతుందని ,లేకపోతే కనీసం ఒకరిని పోషించే భారమైనా తగ్గుతుందని వారు భావిస్తారు.

ఇటువంటి ఆర్థిక వ్యవస్థలో సాధారణ స్థాయి వేతనం లభించే పనులు తక్కువగా ఉంటాయి.

ఆ పనులను చేసేందుకు సిద్ధంగా ఉండేవాళ్లు ఎక్కువగా ఉంటారు.ఖాళీగా,పని లేకుండా గడిపే బదులు ఏదో ఒక పనిని చేసుకుంటూ బతుకు కొనసాగిస్తారు.

ఆ పనులకు సాధారణ స్థాయి వేతనం కన్నా చాలా తక్కువ వేతనమే దక్కుతుంది.అయినప్పటికీ వేరే మార్గం లేక ఆ పనుల్లోనే వీళ్లు కొనసాగుతారు.

ఇటువంటి వారందరూ పనిలోనే ఉన్నట్టు,వారికి ఎటువంటి నిరుద్యోగ సమస్యా లేనట్టు ప్రభుత్వం పరిగణిస్తుంది.ఇది 'ప్రచ్ఛన్న నిరుద్యోగం" కిందకే వస్తుంది.మార్క్స్ 'శ్రామికుల రిజర్వు సైన్యం' అంటూ అభివర్ణించిన నిరుద్యోగుల కోవలోకే ఈ "ప్రచ్ఛన్న నిరుద్యోగులూ" వస్తారు.

ఇటువంటివారి సంఖ్య ఎంత పెరిగితే,అంతమేరకు రిజర్వు సైన్యపు శ్రామికులకు,పనుల్లో ఉన్న శ్రామికులకు మధ్య నిష్పత్తి అంతగా పెరిగిపోతూ వుంటుంది.

ప్రస్తుతం మనం ఇండియాలో ఈ నిష్పత్తి పెరిగిపోవడాన్ని చూస్తున్నాం.అంటే,లెక్కల్లో కనిపించనప్పటికీ, మన దేశంలో నిరుద్యోగం బాగా పెరిగిపోతోంది.

2017-18లో,ఆ తర్వాత 2023-24లో జరిపిన కార్మిక జన సర్వేలను పోల్చి చూస్తే ఈ విషయం స్పష్టంగా తెలుస్తోంది.2017-18లో శ్రమలో పాల్గొన్న మహిళల శాతం 24.7గా ఉంటే అది 2023-24 నాటికి 47.6 శాతానికి పెరిగింది.

మహిళా కార్మికుల సంఖ్య ఈ విధంగా పెరగడం అంటే అది అభివృద్ధే కదా అని అనుకునేవారుంటారు.

సాధారణంగా మహిళ ఉద్యోగం చేస్తే ఆ మేరకు ఆమె ఆర్థిక స్వాతంత్ర్యం కలిగి వుంటుంది.కనుక తన విషయంలో,కుటుంబ నిర్వహణ విషయంలో ఆ మేరకు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోగలుగుతుంది.

అందుచేత మహిళా కార్మికుల శాతం పెరగడం మంచిదే అని అనిపిస్తుంది.కార్మికుల శాతం పెరగడం మంచిది అని అనిపిస్తుంది.

కాని అసలు వాస్తవం దీనికి పూర్తి విరుద్ధంగా ఉంది.పనుల్లో ఉండే మహిళల శాతం పెరిగిన మాట నిజమే కాని ఈ పెరుగుదల ఎక్కువగా ఏ వేతనమూ పొందని పనుల్లో జరిగింది.

అంటే ఈ మహిళల్లో ఎక్కువమంది తమ స్వంత వ్యవసాయ పనుల్లోనో,తమ కుటుంబం నిర్వహించే కుటీర పరిశ్రమ పనుల్లోనో పని చేస్తున్నారు.అయితే వారంతా పనుల్లోనే ఉన్నారు కనుక ప్రభుత్వ సర్వేలో వారిని శ్రామికులుగానే గుర్తిస్తారు.

"స్వయం ఉపాధి పొందుతున్న కార్మికులు"గా వారిని నమోదు చేస్తారు.ఇటువంటి పనులు చేసే మహిళల శాతం పెరగడం అంటే వారు చేసే ఇంటి చాకిరీకి అదనంగా మరింత చాకిరీ తోడయిందే తప్ప అందుకు వారికి ఏ వేతనమూ లభించలేదు కదా.మరి స్వంత ఆదాయం లేనప్పుడు ఆర్థిక స్వాతంత్ర్యం ఎక్కడి నుంచి వస్తుంది?

అంతే కాదు.దేశంలో వ్యవసాయ కమతాల సంఖ్య పెరగలేదు.

కుటీర పరిశ్రమల సంఖ్య కూడా పెరగలేదు.అంటే మొత్తం మీద అదనంగా ఉపాధి అవకాశాలు ఏమీ పెరగలేదు.

కాని వాటిలో పని చేసే మహిళల శాతం మాత్రం పెరిగింది.దీని అర్థం ఏమిటి? అంతకు మునుపు ఆ వ్యవసాయంలో,లేదా కుటీర పరిశ్రమలో కూలీకి పనిచేసే వ్యక్తుల్ని తెచ్చి పెట్టుకునేవారు.

ఇప్పుడు చిన్న కమతాల వ్యవసాయం,కుటీర పరిశ్రమలు చితికిపోతున్నందున కూలీ ఇచ్చి మనుషుల్ని పెట్టుకునే స్తోమత లేకుండా పోయింది.ఫలితంగా అటువంటి పనులన్నీ ఇండ్లలోని మహిళల నెత్తిన పడ్డాయి.

అంతేకాక,అంతకు ముందు ఈ రంగాల్లో బయటవారికి దొరికే పనులు ఇప్పుడు దొరకడం లేదు.అంటే ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయి.కాని ఇదేమీ ప్రభుత్వం వేసే 'నిరుద్యోగ రేటు' అంచనాల్లో ఎక్కడా కనిపించదు.

ఇంటి చాకిరీ,బిడ్డల పెంపకం వంటి బాధ్యతలకు తోడు అదనంగా కుటుంబ వ్యవసాయంలోనో,కుటీర పరిశ్రమలోనో మహిళలు శ్రమ చేయడం పెరిగింది అంటే అది వారి కుటుంబాల్లో పెరిగిన పేదరికాన్ని సూచిస్తుంది.

ఆ కుటుంబ వ్యవసాయమో,లేక కుటీర పరిశ్రమో కొనసాగాలంటే ఈ మహిళలు ఎటువంటి వేతనమూ లేకుండా వాటిలో శ్రమ చేయవలసిందే.

కూలీ ఇచ్చి పనులు చేయించుకునే బదులు ఎటువంటి కూలీ లేకుండా కుటుంబ మహిళలతో అవే పనులు చేయించుకోవడం అంటే ఆ కుటుంబం మరింత పేదరికంలోకి జారిపోతోందని కదా అర్థం?

ఇటువంటి దుర్భర పరిస్థితులు నెలకొన్న కాలంలో ఎన్డీయే ప్రభుత్వం పులి మీద పుట్ర లాగా మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఎత్తిపెట్టేసింది.నిరుద్యోగ సమస్య పట్ల ఈ ప్రభుత్వం ఎంత బాధ్యతారహితంగా వ్యవహరిస్తోందో చూడండి!

వాస్తవానికి ఇటువంటి ఉపాధి హామీ పథకాలు పేదరికంలోకి దిగజారుతున్న గ్రామీణ కుటుంబాలకు ఊరట కల్పిస్తాయి.పేదరికం పెరిగిపోతున్నప్పుడు ఇటువంటి పథకాల అవసరం మరింత ఎక్కువగా ఉంటుంది.

ఆ పథకాన్ని మరింత విస్తరించే బదులు దానిని నీరుగార్చడం ఎంత దారుణమో గమనించండి.పైగా ఈ ఏడాది ఎల్-నినో ప్రభావం వలన పంటల దిగుబడి బాగా దెబ్బతిననుంది.

ఇటువంటి సమయంలో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం వంటిది లేకపోవడం గ్రామీణ పేదరికాన్ని మరింత పెంచుతుంది.

ఇలా ప్రచ్ఛన్న నిరుద్యోగం పెరిగితే దాని ప్రభావం లేబర్ మార్కెట్ మీద కూడా కనిపిస్తుంది.

క్రమానుగతంగా నిర్వహించే కార్మిక సర్వేల నుండి అందే డేటాను పరిశీలిస్తే వేతనాలు లభించే ఉద్యోగాల శాతం తగ్గి,స్వయం ఉపాధి ఉద్యోగాల శాతం పెరుగుతున్నట్టు వెల్లడౌతోంది.

2017లో మొత్తం ఉద్యోగాలలో స్వయం-ఉపాధి ఉద్యోగాల శాతం 52.2 ఉంటే అది 2025 నాటికి 56.2 శాతానికి పెరిగింది.ఇదే కాలంలో వేతనాలు లభించే ఉద్యోగాల శాతం 47.8 నుండి 43.8 కి తగ్గిపోయింది.

వేగంగా పెట్టుబడిదారీ వ్యవస్థగా మార్పు చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో ఇటువంటి ఫలితం వస్తుందని ఎవరూ ఊహించరు.దీనిని బట్టి ఒక్కటే తెలుస్తోంది.పెట్టుబడిదారీ రంగం తగినంతగా ఉపాధి అవకాశాలను కల్పించడం లేదు.

దాంతో ఎక్కువమంది చిన్న స్థాయి ఉత్పత్తి రంగం (చిన్న కమతాల వ్యవసాయం,కుటీర పరిశ్రమలు) వైపు మళ్ళవలసి వస్తోంది.అక్కడ ఇప్పటికే రిజర్వు శ్రామిక సైన్యం గణనీయంగా ఉంది.

2019 తర్వాత స్వయం ఉపాధి ద్వారా పొందుతున్న తలసరి ఆదాయాలు బాగా తగ్గిపోయాయంటే అది ఏమీ ఆశ్చర్యం కలిగించదు. అంతేకాదు.2018-19 తర్వాత రెగ్యులర్ వర్కర్ల వేతనాలలో పెరుగుదల నిలిచిపోయింది.

అదే కాజువల్ వర్కర్ల వేతనాలైతే వాస్తవంగా తగ్గిపోయాయి.లేబర్ మార్కెట్ లో రిజర్వు శ్రామిక సైన్యం శాతం పెరిగిపోయినందువల్ల ఈ పరిస్థితి ఎదురైంది.

భారత ప్రభుత్వ ముఖ్య ఆర్థిక సలహాదారుడు ఈ మధ్య ఈ విషయాన్ని అంగీకరించాడు.

ఆర్థిక వ్యవస్థలో ఉపాధి అవకాశాలు కల్పించబడుతున్నా, ఆ ఉద్యోగాల ద్వారా తగినంత ఆదాయం మాత్రం లభించడం లేదని ఆయన అన్నారు.

ఉద్యోగం,లేదా ఉపాధి అంటే దాని ద్వారా ఒకానొక 'సాధారణ స్థాయి' వేతనం లేదా ఆదాయం లభించేది అయివుండాలి.

ఉద్యోగాలు పెరుగుతున్నాయి కాని ఆదాయాలు పెరగడం లేదంటే దానర్థం ప్రచ్ఛన్న నిరుద్యోగం పెరుగుతోందని ఒప్పుకోవడమే.రిజర్వు శ్రామిక సైన్యం సైజు పెరుగుతోందని అంగీకరించడమే.

దేశంలో పెరుగుతున్న పెట్టుబడిదారీ విధానం గురించి, శరవేగంగా సాధిస్తున్న జీడీపీ వృద్ధి గురించి, స్వదేశీ, విదేశీ బడా కార్పొరేట్లను ఎలాగైనా సంతృప్తిపరిచి, ప్రసన్నం చేసుకుని ఒప్పందాలు కుదుర్చుకోవడం గురించి తెగ గొప్పలు చెప్పుకుంటున్నాయి ప్రభుత్వాలు.

ఈ విధానాలే దేశ ఆర్థిక సమస్యలన్నింటినీ పరిష్కరించేయ గలవని సంబరపడి పోతున్నాయి.కాని వాస్తవంలో శ్రామిక రిజర్వు సైన్యం సాపేక్షంగా పెరిగిపోతోంది.నిష్ట దరిద్రుల శాతం పెరిగిపోతోంది.

ఈ పెట్టుబడిదారీ అభివృద్ధి నమూనా మన దేశానికి గాని,తక్కిన మూడవ ప్రపంచ దేశాలకు గాని ఎందుకూ ఉపయోగపడదన్న వాస్తవాన్ని ఇది స్పష్టం చేస్తోంది.



(సేకరణ: ఏనుగుల వీరాంజనేయులు, సీనియర్ జర్నలిస్టు)

రైతు సంక్షేమమే గ్రామ అభివృద్ధికి పునాది

-నాగారం గ్రామంలో ఘనంగా రైతు సమావేశం

-నాగారం గ్రామ సర్పంచి తనయుడు గొరిగే అనిల్

(జనగామ నవంబర్ 24 తెహెల్కా న్యూస్‌ప్రతినిధి సాగర్)



నాగారం గ్రామంలో మన గ్రోమోర్ సెంటర్ ఆధ్వర్యంలో రైతు సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ తనయుడు గొరిగే అనిల్ ఉపసర్పంచ్ బోట్ల హరీష్ హాజరై రైతులతో మమేకమయ్యారు.ఈ సందర్భంగా మన గ్రోమోర్ ఏరియా మార్కెటింగ్ మేనేజర్ జనకయ్య, సిబ్బంది ప్రసాద్, అనిల్, ఉదయ్ చందు రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంటల యాజమాన్యం, నూతన సాంకేతిక పరిజ్ఞానం, అధిక దిగుబడుల సాధనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నాగారం గ్రామ సర్పంచి తనయుడు గొరిగే అనిల్ మాట్లాడుతూ. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి లక్ష్యంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయి అని తెలిపారుగ్రామ రైతుల సమస్యలు, అవసరాలు తెలుసుకుంటూ వారి అభివృద్ధికి తోడ్పడే కార్యక్రమాల్లో గ్రామ ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావడం అభినందనీయం.ఈ కార్యక్రమంలో రైతులు వేణుగోపాల్ రెడ్డి, చంద్రయ్య, బీరయ్య, రమేష్, కరుణాకర్, యాదగిరి, సందీప్ తదితర స్థానిక రైతులు పాల్గొన్నారు.

కోళ్లపడకల్‌లో రైస్ మిల్లులో తూకాల మాయాజాలం.. రైతుల ఆందోళన!

-ఒక్కో ట్రాక్టర్‌కు 70--80 కిలోల తేడా..
అధికారులకు రైతుల ఫిర్యాదు

తెహెల్కా రంగారెడ్డి జిల్లా నవంబర్ 24ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:



రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం, కోళ్లపడకల్ గ్రామంలోని శ్రీ సాయి మహాలక్ష్మి రైస్ మిల్లులో ధాన్యం తూకాల్లో భారీ వ్యత్యాసం చోటుచేసుకుందని రైతులు ఆరోపించారు. మిల్లు యాజమాన్యం తూకాల్లో తేడా చూపిస్తూ రైతులకు నష్టం కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈరోజు ఉదయం మన్సాన్‌పల్లి శివం ధర్మకాంట వద్ద రెండు ట్రాక్టర్ల ధాన్యాన్ని తూకం వేయించగా, మొదటి ట్రాక్టర్ 5,190 కిలోలు, రెండో ట్రాక్టర్ 5,770 కిలోలుగా నమోదయ్యాయి. అదే రెండు ట్రాక్టర్లను కోళ్లపడకల్‌లోని శ్రీ సాయి మహాలక్ష్మి రైస్ మిల్లులో తూకం వేయించగా, మొదటి ట్రాక్టర్ 5,110 కిలోలు, రెండో ట్రాక్టర్ 5,700 కిలోలుగా నమోదైనట్లు రైతులు తెలిపారు.దీంతో మొదటి ట్రాక్టర్‌కు 80 కిలోలు, రెండో ట్రాక్టర్‌కు 70 కిలోల తేడా వచ్చిందని పేర్కొన్నారు. ఈ వ్యత్యాసం వల్ల ఒక్కో రైతు సుమారు రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయంపై రైస్ మిల్లు యాజమాన్యాన్ని ప్రశ్నించగా వాగ్వాదం చోటుచేసుకుందని రైతులు తెలిపారు. ఇప్పటికే మద్దతు ధర సమస్యలతో ఇబ్బందులు పడుతున్న రైతులకు తూకాల్లో వ్యత్యాసం మరింత భారంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి శ్రీ సాయి మహాలక్ష్మి రైస్ మిల్లులోని తూకం యంత్రాలను తనిఖీ చేసి, రెండు కాంటాల తూకాలను పరిశీలించి, నిజానిజాల పై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. రైతులను మోసం చేయవ ద్దని, వారి కష్టానికి తగిన న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు ఎల్కటి రఘుపతి, బండ బిక్షపతి, కట్టెల రాజశేఖర్, సోలిపేట అనంతరెడ్డి, ఆవుల నరసింహ, సంగం భాస్కర్ గౌడ్, ఆవుల కిష్టయ్య, నాగుల శ్రీకాంత్, పరశురాం, బండ రంగ, ఎల్కటి రాజు, నాగుల వెంకటయ్యతో పాటు చుట్టుపక్కల గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ బీమామార్గదర్శకాలు మార్చాలి ప్రతి రైతుకు బీమాభ రోసా కల్పించాలి

-కేసీఆర్ ప్రవేశ పెట్టిన రైతు బీమావిధానాన్ని పు నరుద్ధరించాలి.
-జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి.

తెహెల్కా న్యూస్ భువనగిరి 24-11-2026.



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్ర భుత్వం అమలు చేస్తున్న ఇంది రమ్మ బీమా పథకం మార్గదర్శ కాలు రైతులకు,సామాన్య ప్రజల కు న్యాయం చేసే విధంగా లేవు. కుటుంబంలో ఒక్కరికి మాత్రమే బీమా వర్తింఎ జేయడం,భూమి ఉన్నవారికి,రేషన్ కార్డు లేనివారి కి పథకం వర్తించకపోవడం వంటి నిబంధ నలు లక్షలాది కుటుంబా లకుఅన్యాయం చేసేలా ఉన్నాయి కుటుంబ పెద్దకు మాత్రమే బీమా కల్పిస్తే ఆ కుటుం బంలోని భార్య, కుమారుడు,కోడలు ఇతర సభ్యు ల పరిస్థితిఏమిటి ఒక కుటుంబం లో ఒక్కరికే భద్రత కల్పించడం ద్వారా మిగతా కుటుంబ సభ్యు ల జీవితాలకు భరోసా ఎలా కల్పి స్తారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గౌరవ మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతు బీమా పథకం రైతులకు ఎంతో భరోసానిచ్చింది. అదే తరహాలో అర్హులైన ప్రతి రైతుకు బీమా రక్ష ణ కల్పించే విధంగా ప్రస్తుతప్రభు త్వం మార్గదర్శకాలను సవరిం చాలి.ఇప్పటికే తెలంగాణ రైతు లు ఎన్నో కష్టాలను ఎదుర్కొంటు న్నారు.సాగునీరు అందక పంట లు ఎండిపోతు న్నాయి.కరెంటు సమస్యలతో వ్యవసాయం ఇ బ్బందుల్లోపడుతోంది. యూరియా బస్తాలు సరైన సమ యంలో అందక రైతులు అవస్థ లు పడుతు న్నారు.పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రా ల్లో సకాలంలో కొనుగోలు చేయక రైతులు నష్టపో తున్నారు. పెట్టుబడి భారాలు,ప్రకృతి వైప రీత్యాలతో రైతుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం,బీమా పథకం పేరుతో కొత్త ఆంక్షలు విధించడం సమం జసం కాదు.ఇందిరమ్మ బీమా పథకంమార్గద ర్శకాలను తక్షణమే సవరిం చాలి. కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతు బీమా తరహాలో రైతులందరికీ బీమా రక్షణ కల్పించాలి.భూమి కలిగిన రైతులకు బీమా వర్తించదనే ని బంధనను తొలగి ంచాలి.రేషన్ కార్డు లేని కారణంగా అర్హు లైన కుటుం బాలకు బీమా నిరాక రించకూడదు .కుటుంబ పెద్ద మరణిస్తే 10 రోజుల్లోపే బీమా డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలి. ఈకార్యక్ర మంలో భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ ఏన్నబో యిన ఆంజనేయులు,బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుని అరెస్టు చేసిన జనగామ పోలీసులు

-వివరాలు వెల్లడించిన సిఐ సత్యనారాయణ రెడ్డి

(జనగామ నవంబర్ 24తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)



జనగామ జిల్లా కేంద్రంలోని వరుస దొంగతనాలు జరుగుతున్నాయి అనే క్రమంలోవెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్(ఐపీఎస్) ఇంచార్జ్ ఏసిపి భీమ్ శర్మ పర్యవేక్షణలోజనగామ ఇన్స్పెక్టర్ పి. సత్యనారాయణ రెడ్డి ఎస్.ఐ టి. సుమన్ ఆధ్వర్యంలో జనగామ చౌరస్తాలో వెహికల్ చెకింగ్ నిర్వహించే క్రమంలో ూ 07 జీబీ 9341 ఽశీఅఽ ఖఅఅఽశీతీఅ దీఅఽవ పై ఒక వ్యక్తి ఒక సంచి ముందు పెట్టుకుని వస్తూ ఉండగా అక్కడ వెహికల్ చెకింగ్ నిర్వహిస్తున్నటువంటి పోలీసు వారిని చూసి పారిపోయే క్రమంలో ఆట్టి వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా అతని పేరు.మహమ్మద్ అజీజ్ తండ్రి రబ్బాని వయసు 39 సంవత్సరాలు కులం ముస్లిం వృత్తి జియో టవర్ టెక్నీషియన్ నివాసం ముస్లిం మైనారిటీ కాలనీ జనగామ అని తెలుపుతూ అట్టి సంచిలో ఏముందని చూడగా అందులో కాలా పెట్టినటువంటి కాపర్ వైర్ ఉండడంతో ఇదెక్కడిది అని అడుగగా తాను గతంలో జనగామ శివారు ప్రాంతాలు అయినటువంటి పెద్ద పహాడ్, వడ్లకొండ, సిద్దంకి, బాణాపురం, జీడికల్ రఘునాథ్పల్లి పలు గ్రామాలలో జియో టవర్లలో ఉన్నటువంటి కాపర్ వైరు దొంగిలించి అమ్ముకునేవాడిని అని తెలుపుతూ వచ్చిన డబ్బులు తన వ్యక్తిగత అవసరాలు తీర్చుకునే వాడినని తెలిపినాడు అట్టి వ్యక్తిని పూర్తి దర్యాప్తు చేసి జ్యుడీషియల్ రిమాండ్కు పంపనయినది అట్టి వ్యక్తిని పట్టుకోవడంలో చురుకుగా ప్రతిభ కనబరిచిన సిబ్బంది బి. కృష్ణ, బి కరుణాకర్, బి.భాస్కర్ మరియు (ఐడి అసిస్టెంట్ సల్మాన్) లను వరంగల్ పోలీస్ కమిషనర్ మరియు వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జనగామ సిఐ సత్యనారాయణ రెడ్డి, ఎస్సై సుమన్, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

యూట్యూబ్ ఛానెళ్ల ఇంటర్వ్యూ కొంప ముంచింది

(హైదరాబాద్ నవంబర్ 24 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)



హైదరాబాద్ గోల్డ్ మ్యాన్ చిన్న గౌడ్‌పై ఐటీ కొరడా. బావమరిది పేరుతో ఉన్న భారీ భవనం అటాచ్. హైదరాబాద్‌లో 'గోల్డ్ మ్యాన్'గా పేరుగాంచిన యాదగిరి చిన్న గౌడ్ అలియాస్ దర్గా చిన్న పహిల్వాన్‌కు ఆదాయపు పన్ను (ఐటీ) శాఖ గట్టి షాక్ ఇచ్చింది. బినామీ ఆస్తుల నిరోధక విభాగం రంగంలోకి దిగి, రాయదుర్గంలో ఉన్న ఆయనకు చెందిన ఓ భారీ అపార్ట్‌మెంట్ భవనాన్ని తాత్కాలి కంగా అటాచ్ చేసింది. ఈ ఆస్తి చిన్న గౌడ్ బావమరిది ప్రణయ్ గౌడ్ పేరు మీద రిజిస్టర్ అయి ఉన్నప్పటికీ, దాని అసలు లబ్ధిదారుడు చిన్న గౌడే అని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. దీంతో ఆ భవనాన్ని, దాని ద్వారా వచ్చే అద్దె ఆదాయాన్ని కూడా ఫ్రీజ్ చేశారు. తుది ఉత్తర్వులు వెలువడే వరకు ఆస్తిని అమ్మడం, బదిలీ చేయడం లేదా ఇతరులకు అప్పగించడంపై నిషేధం విధించారు.ఐటీ శాఖ దర్యాప్తు ప్రకారం.. శేరిలింగంపల్లి పరిధిలోని రాయదుర్గంలో 222 చదరపు గజాల స్థలాన్ని 2019 జూలైలో కొనుగోలు చేశారు. పత్రాల్లో రూ.26.70 లక్షలుగా విలువ చూపగా, ఈ నిధులన్నీ తన బావ చిన్న గౌడ్ సమకూర్చినట్లు ప్రణయ్ గౌడ్ విచారణలో అంగీకరించినట్లు తెలిసింది. స్థలం కొనుగోలు సమయంలో తాను విద్యార్థినని, ఎలాంటి ఆదాయం లేదని కూడా ఆయన వెల్లడించారు. ఆ తర్వాత ఆ స్థలంలో గ్రౌండ్ ప్లోర్‌తో పాటు ఐదు అంతస్తుల భవనాన్ని నిర్మించారు. దీని నిర్మాణానికి అవసరమైన డబ్బును కూడా చిన్న గౌడే సమకూర్చినట్లు ప్రణయ్ స్వచ్ఛంద వాంగ్మూలంలో పేర్కొన్నారు.ఈ అపార్ట్‌మెంట్‌కు నెలకు రూ.3.20 లక్షల అద్దె వస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. అయితే ఈ అద్దె డబ్బులు ఆస్తి యజమానిగా ఉన్న ప్రణయ్ ఖాతాలోకి కాకుండా, చిన్న గౌడ్ భార్య బ్యాంకు ఖాతాకు, అక్కడి నుంచి చిన్న గౌడ్ ఖాతాలకు బదిలీ అయినట్లు అధికారులు గుర్తించారు. దీంతో ప్రణయ్‌ను బినామీదారుడిగా, చిన్న గౌడ్‌ను అసలు లబ్ధిదారుడిగా పేర్కొంటూ ఐటీ శాఖ జాయింట్ కమిషనర్ నవంబర్ 17న తాత్కాలిక అటాచ్‌మెంట్ ఉత్తర్వులు జారీ చేశారు. బినామీ ఆస్తుల లావాదేవీల నిషేధ చట్టం-1988 కింద ఈ చర్యలు తీసుకున్నారు.గతంలో చిన్న గౌడ్ పలు యూట్యూబ్ ఛానెళ్లకు ఇంటర్వ్యూలు ఇవ్వడంతో ఐటీ శాఖ ఆయనపై దృష్టి సారించింది. ఏప్రిల్‌లో సోదాలు నిర్వహించి, అతని వద్ద ఉన్న 900 గ్రాముల బంగారంలో, 700 గ్రాములకు సరైన లెక్కలు చూపకపోవడంతో స్వాధీనం చేసుకున్నారు. తన ఐటీ రిటర్నుల్లో కేవలం రూ.4 లక్షల ఆదాయం మాత్రమే చూపిన చిన్న గౌడ్ వద్ద ఇంతటి ఆస్తులు ఎలా సమకూరాయనే కోణంలో అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. తాజాగా బినామీ ఆస్తిని అటాచ్ చేయడం ఈ కేసులో కీలక పరిణామంగా మారింది.

కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామికి నవాభిషేకాలు



తెహెల్కా న్యూస్ భువనగిరి 24-11-2026.

శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం శబరి నగర్ భువనగిరిలో కార్తీక పౌర్ణమి సం దర్భంగా ఉదయము 10 గంటల కు శ్రీ రమా సహిత సత్యనారా యణ స్వామికి నవాభిషేకాలు భక్తులచే అత్యంత వైభవంగా నిర్వహించారు.తదనంతరం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతం చేశారు.సత్యనారాయణ స్వామి వ్రతం చేసినవారికి చేసిన ఫల ము చూసినవారికి చూసిన ఫలం లభించును. 300 మంది అయ్య ప్పలు 100 మంది భక్తులు కు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్య క్షులు వెంకటేశ్వర్లు సెక్రెటరీ దిండి సత్యం గురు స్వామి ఉపాధ్యక్షు లు గాదె శ్రీనివాస్,మార్త వెంకటే శం,మంచికొండ వినోద్,చింత రవీందర్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ చీక టి మల్ల రాములు గురు స్వామి సభ్యులు పోకల సోమన్న మం చాల రిషికేష్ పల్లె నరేష్ సుగ్గుల చంద్రశేఖర్, అయ్యప్ప స్వాము లు భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గురునానక్ జయంతి వేడుకల్లో పాల్గొన్న డీసీపీ రాజమహేంద్ర నాయక్ ఐపీస్



(జనగామ, నవంబర్ 24 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)

గురునానక్ 557వ జయంతిని పురస్కరించుకుని జనగామ పట్టణం లోని అంబేద్కర్ నగర్ చౌరస్తా వద్ద గల 'గురుద్వారా గురు సింగ్ సభ'లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకలకు జనగామ జిల్లా డీసీపీ (ఐపీఎస్) రాజమహేంద్ర నాయక్ ముఖ్య అతిథిగా హాజరై, గురుద్వారాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా గురుద్వారా నిర్వాహకులు డీసీపీకి ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో గురుద్వారా కమిటీ సభ్యులు రఫ్తార్ సింగ్, ప్రేమ్ సింగ్, గురు ప్రేమ్ సింగ్, బల్వీర్ సింగ్, సమ్ షేర్ సింగ్, సేవా సింగ్‌తో పాటు పెద్ద సంఖ్యలో సిక్కు సోదరులు, స్థానిక భక్తులు పాల్గొని గురునానక్ జయంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

కేయూలో ఎస్ఐ రిక్రూట్ మెంట్ మాక్ టెస్ట్



(హైదరాబాద్ నవంబర్ 24 తెహెల్కా న్యూస్ప్రతినిధి సాగర్)

హైదరాబాద్ సమీక్షా ఐఏఎస్ అకాడమీ, కాకతీయ విశ్వవిద్యాల యం అంబేద్కర్ స్టడీ సెంటర్ వారు సంయుక్తంగా ఎస్ఐ రిక్రూట్మెంట్ మోక్ టెస్ట్ నిర్వహించడం జరిగింది.కేయూ దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ సురేష్ లాల్ ,కేయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈస నారాయణ, అంబేద్కర్ స్టడీ సెంటర్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పుల్లా శ్రీనివాస్, సమీక్షా అకాడమీ డైరెక్టర్లు డాక్టర్ కె. వాసు, ఏ. ప్రవీణ్ కుమార్ పరీక్షని ప్రారంభించారు. సుమారు 200 అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో కేయూ పోలీస్ స్టేషన్ సిఐ రవి కుమార్ పాల్గొని అభ్యర్థులకు సూచనలు చేసి ఎక్కువ మంది అభ్యర్థులు పరీక్ష ఉత్తీర్ణత సాధించి పోలీస్ డిపార్ట్మెంట్ లో జాయిన్ కావాలని ఆకాంక్షించారు. సమీక్షా అకాడమీ వారు అభ్యర్థుల కొరకు 26వ తేదీన మరొక మోక్ టెస్ట్ నిర్వహిస్తామని డైరెక్టర్స్ తెలిపారు.అభ్యర్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు.

తెలంగాణ జైళ్లు ,దిద్దుబాటు సేవల డైరెక్టర్ జనరల్, ఐపీఎస్ అధికారిణి స్వాతి లక్రా, హైదరాబాద్‌లోని చంచల్‌గూడలో ఉన్న మహిళా ప్రత్యేక జైలును సందర్శించి తనిఖీ చేశారు

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్

ఈ తనిఖీ సందర్భంగా, ఆమె ఖైదీల రిజిస్టర్లు, మూలకాత్ (సమావేశ) గది, ఇ-ప్రిజన్స్ పోర్టల్, జ్యుడీషియల్ గది, ప్రధాన వంటగది, రేషన్ గోదాము, సరుకుల రాక మరియు పోక రిజిస్టర్లు, బేకరీ, వర్క్‌షాప్, ఖైదీల క్యాంటీన్, తేనె శుద్ధి యూనిట్, ఆసుపత్రి, ఖైదీల బ్యారక్‌లు మరియు కౌన్సెలింగ్ గదితో సహా జైలు పరిపాలన మరియు ఖైదీల సంక్షేమానికి సంబంధించిన వివిధ అంశాలను సమీక్షించారు. ఖైదీలకు అందుబాటులో ఉన్న ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు, అనుసరిస్తున్న వైద్య విధానాలు, మందుల లభ్యత మరియు వాటిని అందించే తీరును అర్థం చేసుకోవడానికి ఆమె వైద్య అధికారితో మాట్లాడారు. ఖైదీలకు అందిస్తున్న న్యాయ సహాయం మరియు మద్దతు సేవల గురించి తెలుసుకోవడానికి ఆమె రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ ప్రతినిధులతో కూడా సంభాషించారు.పర్యటనలో భాగంగా, ఆమె చంచల్‌గూడ జైలు ప్రాంగణంలో పనిచేస్తున్న ఇనుప పరిశ్రమ, కలప తయారీ యూనిట్, కాగితపు సంచుల తయారీ మరియు ముద్రణ యూనిట్లు, ఇంకా ఇతర వృత్తి విద్యా కార్యక్రమాలతో సహా పలు పారిశ్రామిక యూనిట్లను తనిఖీ చేశారు.ఈ పర్యటన ద్వారా, ఖైదీల కోసం చేపట్టిన వివిధ సంక్షేమం, ఆరోగ్య సంరక్షణ, న్యాయ సహాయం, వృత్తి శిక్షణ మరియు పునరావాస కార్యక్రమాలతో పాటు, వారు అందిస్తున్న ఉత్పాదక కార్యకలాపాలు మరియు సేవల గురించి ఆమెకు సవివరమైన అవగాహన లభించింది. ఖైదీలకు మానవతాపూర్వక జీవన పరిస్థితులు, నిత్యావసర సేవల అందుబాటు, నైపుణ్యాభివృద్ధి అర్థవంతమైన పునరావాస అవకాశాలు కల్పించడం యొక్క ప్రాముఖ్యతను ఈ తనిఖీ మరోసారి స్పష్టం చేసింది.#తెలంగాణజైళ్లశాఖ #మహిళలప్రత్యేకజైలు #స్వాతీలక్రేటింగ్‌జైళ్లు #డీజీజైళ్ల ఎస్‌టీజీ #జైలుతనిఖీ



కాశీ గంగా జలంతో శివుడికి అభిషేకం.. నూతన ముఖద్వారానికి భూమిపూజ

తెహెల్కా రంగారెడ్డి జిల్లా నవంబర్ 24ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

మహేశ్వరం:కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని మహేశ్వరం గ్రామంలోని శ్రీ శివగంగ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో పవిత్ర గంగా జలాభిషేకం,ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ హోంమంత్రి తుళ్ళ దేవేందర్ గౌడ్ కోరిక మేరకు కాశీ పుణ్యక్షేత్రం నుంచి తీసుకువచ్చిన పవిత్ర గంగా జలంతో పరమశివునికి అభిషేకం చేశారు. ఈ సందర్భంగా 108 కలశాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులు గంగా హారతి సమర్పించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నూతన ముఖద్వారం (కమాన్) నిర్మాణానికి తుళ్ళ దేవేందర్ గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుళ్ళ వీరేందర్ గౌడ్,యాదగిరిగుట్ట దేవస్థాన పాలక మండలి సభ్యులు విజయేందర్ గౌడ్,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పోతర్ల సుదర్శన్ యాదవ్, మండల అధ్యక్షుడు తెలగమల యాదీష్,సర్పంచ్ మునగపాటి నవీన్,ఆలయ కమిటీ చైర్మన్ కుమార్,గ్రామ పెద్దలు కరోల చంద్రయ్య,రుద్ర నాగరాజు,దేశియా నాయక్, సుధీర్ గౌడ్,వనంపల్లి శ్రవణ్,కాకి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



కూకట్ పల్లి శ్రీరామ నగర్ కాలనీ శంషీగూడ మహా పడిపూజ మహోత్సవంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ నవంబర్ 24 .

శ్రీరామ నగర్ కాలనీ, శంషీగూడ అయ్యప్ప స్వామి ఆలయ చైర్మన్ జే.భాస్కర్ స్వామి ఆహ్వానం మేరకు మంగళవారం సాయంత్రం నిర్వహించిన 18 కలశాల మహా పడిపూజ మహోత్సవంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి పాల్గొని అయ్యప్ప స్వామివారి దివ్య దర్శనం చేసుకొని భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, శాంతి సమృద్ధులతో జీవించాలని స్వామి వారిని ప్రార్థించారు. అయ్యప్ప స్వామి భక్తి, ఆధ్యాత్మికత, క్రమశిక్షణ, సేవాభావం ప్రతి ఒక్కరిలో పెంపొందాలని వారు ఆకాంక్షించారు. మహా పడిపూజను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించిన భాస్కర్ కి, నిర్వాహకులకు, గురుస్వాములకు అయ్యప్ప భక్తులకు ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు అభినందనలు తెలియజేశారు. ఈ పూజ కార్యక్రమంలో అరుణ్ గురుస్వామి, కాలనీ ప్రజలు, భాస్కర్ మిత్ర బృందం, అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.



మారుమూల గ్రామాల్లో కంటి వైద్య శిబిరాలు అభినందనీయం

-లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ బట్టు మధు

తెహెల్కా న్యూస్ నవంబర్ 24,నేరేడు చర్ల :

మారుమూల గ్రామాల్లోని నిరుపేదలకు ఉచిత కంటి వైద్య సేవలు అందించడం అభినందనీయమని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ బట్టు మధు అన్నారు. నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గుండ్లపహాడ్ గ్రామంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని క్లబ్ అధ్యక్షుడు షేక్ యూసుఫ్, సర్పంచ్ వడిత్య సైదమ్మ, లక్ష్మణ్ నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా బట్టు మధు మాట్లాడుతూ.. కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించడం గొప్ప సేవా కార్యక్రమ మని కొనియాడారు. కంటి చూపు ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో ముఖ్యమని, ఇలాంటి సేవలతో నిరుపేదలకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి సరికొప్పుల నాగేశ్వర రావు, వార్డు సభ్యుడు మట్టయ్య, కంటి వైద్య సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



కూరగాయల ధరలతో సామాన్యుడికి కన్నీళ్లు!

-కార్తీక మాసం ప్రభావంతో పెరిగిన గిరాకీ.. వ్యాపారుల ఇష్టారాజ్యం

తెహెల్కా న్యూస్ నవంబర్ 24, కామారెడ్డి ప్రతినిధి:

కార్తీక మాసం సామాన్య ప్రజలకు కూరగాయల ధరల రూపంలో కొత్త కష్టాలను తెచ్చిపెడుతోంది. రోజురోజుకూ పెరుగుతున్న కాయగూరల ధరలతో పేద, మధ్యతరగతి కుటుంబాల వంటగది బడ్జెట్ తలకిందులవుతోంది. మార్కెట్‌కు రూ.500 తీసుకెళ్లినా కనీసం సంచి నిండా కూరగాయలు కొనలేని పరిస్థితి ఏర్పడింది. ఒకవైపు నిత్యావసర వస్తువుల ధరలు, మరోవైపు కూరగాయల ధరల పెరుగుదలతో సామాన్యులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డిమాండ్ పెరిగింది.. ధరలు ఎగబాకాయి! కార్తీక మాసం కావడంతో చాలామంది మాంసాహారానికి దూరంగా ఉంటూ శాకాహారానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. అయ్యప్ప స్వామి మాలధారణ, వనభోజనాలు, వివాహాలు, ఇతర శుభకార్యాల కారణంగా కూరగాయలకు గిరాకీ పెరిగింది. ఇదే అదనుగా కొందరు వ్యాపారులు ధరలను పెంచి విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో కిలో రూ.30 నుంచి రూ.40 ఉన్న కూరగాయలు ప్రస్తుతం రూ.80 నుంచి రూ.120 దాటుతున్నాయి. టమాటా, వంకాయ, బెండకాయ, దొండకాయ, క్యారెట్, బీన్స్ ధరలు సామాన్యులకు భారంగా మారాయి. ముల క్కాయ కిలో రూ.50, ఉల్లిపాయలు రూ.70, పచ్చి మిర్చి రూ.120 వరకు పలుకుతుండటంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. కిలోల కొద్దీ కొనుగోలు చేసే రోజులు పోయి పావు కిలో, అర కిలోతోనే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. మార్కెట్లపై నిఘా కరువు! కూరగాయల ధరలు ఇష్టానుసారంగా పెరుగుతున్నా సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడిందని ప్రజలు విమర్శిస్తున్నారు. రైతుల వద్ద తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్న కూరగాయలను మార్కెట్లలో అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పంట దిగుబడి తగ్గడం, రవాణా ఖర్చులు పెరగడం వంటి కారణాలు చెబుతున్న వ్యాపారుల ధరలపై అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. తూనికలు, కొలతల్లో మోసాలు జరగకుండా ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రైతు బజార్లతో ఉపశమనం కల్పించాలి కూరగాయల ధరల భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని సామాన్యులు కోరుతున్నారు. గ్రామాలు, పట్టణాల్లో రైతు బజార్లను అందుబాటులోకి తీసుకొచ్చి రైతుల నుంచి నేరుగా వినియోగదారులకు తక్కువ ధరలకు కూరగాయలు విక్రయించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అధిక ధరలకు విక్రయించే వ్యాపారులపై నిఘా పెట్టి ధరలను నియంత్రిస్తేనే సామాన్య కుటుంబాలకు కొంత ఉపశమనం లభిస్తుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.






బంగారం ధరలు


manepally Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES
24 kt ₹ 1,27,800 10gms
22 kt ₹ 1,17,150 10gms
SILVER ₹ 1,59,900 1kg
Contact: 6309 111299 | 99120 10888

కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యే క పూజలు



తెహెల్కా న్యూస్ భువనగిరి 24-11-2026.

కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పుర స్కరించుకొని ఈరోజు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కుతాడి సురేష్ కుటుంబ సమేతంగా భు వనగిరి పట్టణంలోని శ్రీ పచ్చల కట్ల సోమేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వహిం చడం జరిగింది.అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో దీపోత్సవంలోపాల్గొ ని,స్వామివారి ఆశీస్సులు పొం దడం జరిగింది.ఆ పరమశివుని కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని,ప్రతి ఒక్కరి కుటుంబాల్లో సుఖసంతో షాలు, ఆయురారోగ్యాలు, అష్టై శ్వర్యాలు వెల్లివిరియాలని మన స్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది.

తాజ్ పూర్ లో ఘనంగా కార్తిక మహోత్సవ వేడుకలు. శ్రీ శ్రీ త్రి లింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవా లు.



తెహెల్కా న్యూస్ భువనగిరి 24-11-2026.

మండలంలోని తాజ్పూర్ గ్రామం లోకార్తీక మహోత్సవం సందర్భం గా శ్రీ శ్రీ త్రిలింగేశ్వర స్వామి బ్ర హ్మోత్సవాల సందర్భంగా ఆల యంలో గణపతి పూజ,రుద్రాభి షేకం,సామూహిక సత్యనారాయ ణ స్వామి వ్రతాలు, కార్తీకమాస దీప ఉత్సవాలను గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఉదయం 4 గంటలకే భక్తులు తె ల్లవారుజామునే ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఈ కార్తీక మహోత్సవానికి రాష్ట్రం నుంచి జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్,ఆర్ ఎస్ కె ఫౌండేషన్ చైర్మన్ ర్యాకల శ్రీనివాస్, దేవాలయ కమిటీ చైర్మ న్,ధర్మకర్తలు,ఉపసర్పంచ్,వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

జగన్ గురూజీ కి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన గొట్టిముక్కల జెశ్వంత్ రావు

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ నవంబర్ 24



జగన్ గురూజీ వివాహ వార్షికోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల జెశ్వంత్ రావు (దేశాల్), దేశాల్ మిత్రమండలి సభ్యులతో కలిసి గురూజీ ని పూలమాలతో ఘనంగా సత్కరించి హృదయ పూర్వక వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గత 30 సంవత్సరాలుగా యోగ విద్యను బోధిస్తూ ఎంతోమందికి ఆరోగ్యం, ఆధ్యాత్మికతపై అవగాహన కల్పిస్తున్న జగన్ గురూజీ, అన్నపూర్ణ దేవి ఆలయంలో ప్రతిరోజూ నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ సేవా మార్గంలో విశేష కృషి చేస్తున్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో గొట్టిముక్కల జెశ్వంత్ రావు (దేశాల్) పాల్గొని అన్నదాన సేవలో భాగస్వాములయ్యారు. 30 ఏళ్లుగా యోగ బోధనతో సమాజానికి ఆరోగ్య మార్గాన్ని చూపిస్తూ, నిత్య అన్నదానంతో ఆకలితో ఉన్నవారి కడుపు నింపుతున్న జగన్ గురూజీ సేవలు అభినందనీయం. గురూజీ కి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, దంపతులు నిండు నూరేళ్లు ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.

తుర్కపల్లి పోలీస్ స్టేషన్‌ను వార్షి కంగా తనిఖీ చేసిన యాదాద్రి SDPO పి. శ్రీనివాస్ నాయుడు.

తెహెల్కా న్యూస్ భువనగిరి 24-11-2026.



మంగళవారం జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ IPS ఆదేశాల మేరకు, SDPO పి. శ్రీనివాస్ నాయుడు తుర్కపల్లి పోలీస్ స్టేషన్‌ను వార్షి కంగా తనిఖీ నిర్వహించారు.ఈ సంద ర్భంగా పోలీస్ స్టేషన్‌లో ని వివిధ రికార్డులు ,క్రైమ్ ఫైల్స్, సిబ్బందికిట్ ఆర్టికల్స్ ను క్షుణ్ణం గా పరిశీలించారు.పోలీస్ సిబ్బం దితో పరేడ్ నిర్వహించి,వారిపని తీరు,క్రమశిక్షణ,విధి నిర్వహణ తీరును సమీక్షించారు. అనంతరం సిబ్బందికి పలు కీలక సూచనలు చేస్తూ, ప్రజలకు మెరు గైన పోలీస్ సేవలు అందించాల ని ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించి పరిష్కరించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం అప్రమత్తంగా ఉండా లని ఆదేశిం చారు.పెండింగ్ కేసుల దర్యాప్తు ను వేగవంతం చేస్తూ, రికార్డుల నిర్వహణలో క్రమశిక్షణ పాటిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట రూరల్ సీఐ ఎం.శంకర్ మరియు తుర్కపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఎచ్ ఓ శివకృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

నడిగూడెం ,నవంబర్24(తెహెల్కా న్యూస్)



సాయి మందిరంలోకార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని నడిగూడెం శిరిడి సాయిబాబా మందిరంలో మంగళ వారం గోపూజ ప్రత్యేక అభిషేకం సాయంత్రం కార్తీక దీపోత్సవం జ్వాలాతోరణం సహస్ర దీపాలంకన కార్యక్రమాలను నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబా వారి మందిరంలో కార్తీక దీపాలను వెలిగించారు కార్యక్రమంలో సాయి సేవా సమితి అధ్యక్షుడు పందిరి వెంకటరెడ్డి సభ్యులు మహేష్ బాలాజీ నాయక్ ఎంవి రమణారావు దివ్వెల శ్రీనివాస్ ఉపేందర్ సూర్య ప్రకాశరావు దయాకర్ మందిర పూజారి రాజశేఖర్ శర్మ, కిషోర్ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గా నియమితులు అయిన M A ఏజాస్ కి అలెర్ యూత్ తరుపున సత్కారం

తెహెల్కా న్యూస్ భువనగిరి 24-11-2026.



ఆలేరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గా నియమితులు అయిన వీ ా ఏజాస్ ని అలేర్ యూత్ నాయకులు కలిసి శాలు వాతో సత్కారించి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.ఎం ఏ ఎజాజ్ కి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవి రావడం వల్ల అలెర్ యూత్లో నూతన ఉత్సా హం నెలకొంది,ఈ పోస్ట్ రావడా నికి ప్రోత్సహించినందుకు ప్రభు త్వ విప్ ఆలేరు ఎం ల్ ఏ బిర్లా ఐలయ్యకి అలెర్ యూత్ తరు పున పత్యేక ధన్యవాదాలు తెల పడం జరిగింది.

డిసెంబర్ 6న హుజూర్నగర్ లో కాపు వనభోజనాలు

సూర్యాపేట, నవంబర్ 24(తెహెల్కా న్యూస్)



సూర్యాపేట జిల్లా, హుజూర్నగర్ పట్టణంలోని ఫనిగిరి సీతారామ చంద్రస్వామి దేవాలయం వద్ద మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 6న ఆదివారం కార్తీక వనభోజనం మహోత్సవం జరుగుతు ందని, ఈ కార్యక్రమానికిమున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్, ప్రధాన కార్యదర్శి శ్రీ జల్లేపల్లి వెంకటేశ్వర్లు హాజర వుతున్నారని, కోలా నాగేశ్వరరావు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసిన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి

తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ నవంబర్ 24



హైదరాబాద్ కోకాపేటలో మున్నూరు కాపు ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రూ. 5 కోట్లు మంజూరు చేసిన సందర్భంగా రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ తో కలిసి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి.

3వ వరల్డ్ మేయర్స్ ఫోరం సదస్సుకు మేయర్ కోలగాని శ్రీనివాస్‌కు ఆహ్వానం

తెహెల్కా న్యూస్నవంబర్ 24 కరీంనగర్ ప్రతినిధి :

ముంబై వేదికగా జరగనున్న ప్రతిష్టాత్మక '3వ వరల్డ్ మేయర్స్ ఫోరం' అంతర్జాతీయ సదస్సుకు కరీంనగర్ నగర మేయర్ కోలగాని శ్రీనివాస్‌కు ఆహ్వానం అందింది. నవంబర్ 25, 26, 2026 తేదీలలో ముంబైలోని ఫెయిర్‌మాంట్ హోటల్ (ఇన్ఫినిటీ బాల్‌రూమ్ / గ్రాండ్ టెర్మినస్) వేదికగా ఈ రెండు రోజుల సదస్సు జరగనుంది. ప్రపం చవ్యాప్తంగా ఉన్న దాదాపు 30 దేశాల నగరాల మేయర్లు, దేశంలోని వివిధ రాష్ట్రాల పట్టణాభివృద్ధి శాఖ మంత్రులు, స్థానిక ప్రభుత్వ ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొని భవిష్యత్ నగరాల అభివృద్ధిపై చర్చించనున్నారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

- సదస్సులోని ప్రధాన అంశాలు.

మొదటి రోజు (నవంబర్ 25) ప్రారంభ సమావేశం అనంతరం 'భారతదేశం 2047 కోసం ప్రణాళిక – 2047 నాటికి నగరాలను పునర్నిర్మించడం', ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్ ఆధారిత భవిష్యత్ నగరాల నిర్వ హణ, పట్టణ వ్యర్థాల సమస్య పరిష్కారం, సర్క్యులర్ సిటీస్, ప్రపంచ పెట్టుబడుల ద్వారా స్థానిక అభివృద్ధి వంటి కీలక అంశాలపై సాంకేతిక సమావే శాలు జరగనున్నాయి. సాయంత్రం సాంస్కృతిక కార్య క్రమాలు, విందు ఏర్పాటు చేశారు. రెండవ రోజు (నవంబర్ 26) నగరాలను మరింత సురక్షితంగా మార్చడం, నదీ నగరాల అభివృద్ధి, ప్రజల ప్రయాణా నికి ప్రాధాన్యతనిచ్చే పట్టణ రవాణా వ్యవస్థ, నెట్-జీరో మౌలిక సదుపాయాలు, వాతా వరణ సంక్షోభం ఎదుర్కోవడం, మెట్రోపా లిటన్ పాలన బలోపేతం మరియు క్రీడా దౌత్యం ద్వారా ఆరోగ్యకరమైన నగరాల నిర్మాణం వంటి అంశాలపై చర్చించి ముగింపు సమావేశం నిర్వహించనున్నారు. ఈ అంతర్జాతీయ వేదికపై కరీంనగర్ నగర అభివృద్ధి నమూనాను వివరించడంతో పాటు, ఇతర ప్రపంచ నగరాల



అత్యుత్తమ విధానాలను అధ్యయనం చేసేం దుకు ఈ సదస్సు ఎంతో దోహదపడనుంది.

ప్రేమ ముసుగులో పరిచయాలు..ప్రాణాల మీదకు తెస్తున్న వివాదాలు..!

-క్షణికావేశానికి బలవుతున్న యువత.. కన్నీటి సంద్రంలో కుటుంబాలు

-లాడ్జి కిటికీలోంచి పడి 23 ఏళ్ల యువతి మృతి

-ప్రియుడిపై హత్య కేసు నమోదు

తెహెల్కా న్యూస్ నవంబర్ 24 న్యూస్ డెస్క్:

ప్రేమ..జీవితంలో అందమైన అనుభూతి కావాలి. కానీ,అదే ప్రేమ పేరుతో ఏర్పడుతున్న పరిచయాలు, అనుమానాలు, ఘర్షణలు కొందరి జీవితాల్లో విషాదాన్ని నింపుతున్నాయి.క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు నిండు జీవితాలను బలితీసుకుంటుండగా, కన్నవారి ఆశలు అడియాశలవుతున్నాయి. కర్ణాటకలో చోటుచేసుకున్న ఓ యువతి మృతి ఘటన మరోసారి యువత ఆలోచనా విధానంపై, తల్లిదండ్రుల బాధ్యత పై చర్చకు తెరలేపింది.హాసన్‌కు చెందిన ఐశ్వర్య (23) నవంబర్ 19న తన ప్రియుడు సంతోష్‌తో కలిసి కర్ణాటకలోని గంగమ్మగుడి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న ఓ లాడ్జికి వెళ్లింది.అక్కడ ఇద్దరి మధ్య ఏం జరిగిందో తెలియదు కానీ,కొద్దిసేపటికే వారి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.ఈ క్రమంలో ఐశ్వర్య కిటికీ లోంచి కిందపడి ప్రాణాలు కోల్పోయింది. సంతోష్ ఆమెను నెట్టేయడంతోనే ఈ ఘటన జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా వెల్లడించారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు సంతోష్‌పై హత్య కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.ఘటన వెనుక పూర్తి కారణాలను తెలుసుకునేందుకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

-ప్రేమంటే ప్రాణం తీసుకునే హక్కు కాదు

ప్రేమించడం తప్పు కాదు..ప్రేమించిన వ్యక్తిని నమ్మ డం కూడా తప్పు కాదు.కానీ,ప్రేమ పేరుతో ఎదుటి వారిపై ఆధిపత్యం చెలాయించడం, అనుమానాలతో వేధించడం,విభేదాలు వచ్చినప్పుడు హింసకు దిగడం మాత్రం మానవత్వం కాదు.ఒకరి జీవితంలోకి ప్రవేశించినంత మాత్రాన వారి జీవితంపై హక్కు వచ్చినట్లు భావించడం ప్రమాదకరమైన ఆలోచన. ప్రేమలో విభేదాలు రావచ్చు..అభిప్రాయాలు మారవ చ్చు. .సంబంధాలు ముగియవచ్చు.కానీ,ఏ కారణం తోనూ ఒకరి ప్రాణానికి ముప్పు కలిగించే హక్కు మరొకరికి లేదు.

-కన్నవారి కలలు కన్నీళ్లుగా మారుతున్నాయి

ఒక బిడ్డ పుట్టినప్పటి నుంచి తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో పెంచుతారు.చదివించి, ప్రయోజకులను చేసి,జీవితంలో ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని కలలు కంటారు.అలాంటి బిడ్డ ప్రేమ పేరుతో వెళ్లిన చోట ప్రాణాలు కోల్పోయిందనే వార్త వింటే ఆ కుటుంబం పడే వేదన వర్ణనాతీతం.ఒక్క విషాద ఘటనతో ఒక కుటుంబం భవిష్యత్తే అంధకారంలోకి వెళ్లిపోతుంది.

-నిఘా కాదు..నమ్మకమే రక్షణ

పిల్లల ప్రవర్తనలో మార్పులు వచ్చినప్పుడు తల్లిదండ్రులు గుర్తించాలి.అయితే అనుమానించడం ,ఆంక్షలు విధించడం పరిష్కారం కాదు.పిల్లలతో స్నేహితుల్లా మెలుగుతూ వారి సమస్యలు, పరిచ యాలు, భావోద్వేగాలను అర్థం చేసుకోవాలి. ఎలాంటి సమస్య వచ్చినా తమతో పంచుకోవచ్చనే భరోసా కల్పించాలి. అదే సమయంలో యువత కూడా తెలి యని వ్యక్తులను గుడ్డిగా నమ్మకుండా,వ్యక్తిగత భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి.ఎక్కడైనా ప్రమాదకర పరిస్థితులు ఎదురైతే వెంటనే బయటపడేందుకు ప్రయత్నించి కుటుంబ సభ్యులకు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

-క్షణికావేశం కాదు..జీవితంపై బాధ్యత కావాలి



యువత గుర్తుంచుకోవాల్సిన విషయం ఒక్కటే..ప్రేమ జీవితంలో ఒక భాగం మాత్రమే కానీ,జీవితమే కాదు.ప్రేమలో విఫలమైనా, పరిచయాలు దూరమైనా జీవితం ఆగిపోదు.సమస్యలకు పరిష్కారాలు ఉంటా యి. కానీప్రాణం పోతే తిరిగి రాదు.ప్రేమ పేరుతో హింసకు పాల్పడేవారిపైనా, ఆవేశంలో ప్రమాదకర నిర్ణయాలు తీసుకునే వారిపైనా చట్టపరమైన చర్యలు తప్పవు.ఒకరి క్షణికావేశం..మరో కుటుంబానికి జీవితకాల శోకం కాకూడదు.ప్రేమలో అనుబంధం ఉండాలి.. అనుమానం కాదు.గౌరవం ఉండాలి.. హింస కాదు.యువతలో భావోద్వేగ పరిపక్వత పెర గాలి..తల్లిదండ్రులు పిల్లలకు నమ్మకమైన తోడుగా నిలవాలి. ఎందుకంటే ప్రేమకంటే ముందు ప్రాణం.. ప్రతి బంధం కంటే ముందు మనిషి భద్రత ముఖ్యం.

బుల్లెట్ ట్రైన్ సాధనకు కార్తీక మహా దీపోత్సవం



-సద్దుల చెరువు ట్యాంక్‌బండ్‌పై దీపాలతో నిరసన

-ఉద్యమానికి మహిళలు,విద్యార్థినుల సంఘీభావం

-సూర్యాపేట మీదుగా బుల్లెట్ రైలు వెళ్లే వరకు పోరాటం ఆగదు:అఖిలపక్ష నేతలు

తెహెల్కా న్యూస్ నవంబర్ 24 సూర్యాపేట:

సూర్యాపేట జిల్లా మీదుగా బుల్లెట్ ట్రైన్ నడపాలనే డిమాండ్‌తో కొనసాగుతున్న ఉద్యమం వినూత్న నిరసనలకు వేదికవుతోంది.కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని మంగళవారం సూర్యాపేట పట్టణంలోని సద్దుల చెరువు ట్యాంక్‌బండ్‌పై బుల్లెట్ ట్రైన్ సాధన కార్తీక మహా దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన మహిళలు, కళాశాల విద్యార్థినులు,ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని ఉద్యమానికి తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై బుల్లెట్



ట్రైన్ ఆకృతిలో దీపాలను వెలిగించి తమ నిరసనను వినూత్నంగా వ్యక్తం చేశారు.సూర్యాపేట మీదుగా బుల్లెట్ రైలు వెళ్లాలనే ఆకాంక్షను దీపాల వెలుగుల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా అఖిలపక్ష బుల్లెట్ ట్రైన్ సాధన కమిటీ నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బుల్లెట్ రైలు కారిడార్‌ను జాతీయ రహదారి 65 వెంట శంషాబాద్ నుంచి సూర్యాపేట మీదుగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. సూర్యాపేటకు రైల్వే మార్గం కల్పించడంతో పాటు ప్రతిపాదిత బుల్లెట్ రైలు మార్గంలోనూ జిల్లాకు స్థానం కల్పించాలని కోరారు.సుమారు 1.70 లక్షల జనాభా కలిగిన సూర్యాపేట పట్టణం రెండు రాష్ట్రాల మధ్య ప్రధాన వాణిజ్య,రవాణా కేంద్రంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ ఇప్పటికీ రైలు సౌకర్యం లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవే దన వ్యక్తం చేశారు.ఇంతటి ప్రాధాన్యత కలిగిన జిల్లాకు రైల్వే కనెక్టివిటీ కల్పించాల్సిన బాధ్యత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు.ఇప్పటివరకు ప్రజలను చైతన్యపరుస్తూ శాంతియుతంగా ఉద్యమా



న్ని కొనసాగించామని, ప్రభుత్వాలు స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు.అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలపై ఉద్యమ ప్రభావం పడేంతవరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.కార్తీక దీపోత్సవంలో మహిళలు,విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ఉద్యమానికి ప్రజల నుంచి లభిస్తున్న మద్దతుకు నిదర్శనమని నాయకులు పేర్కొన్నారు. సూర్యాపేటకు రైల్వే మార్గం,బుల్లెట్ ట్రైన్ కారిడార్ సాధించేవరకు ఐక్యంగా పోరాడాలని పిలుపుని చ్చారు.ఈ కార్యక్రమంలో బుల్లెట్ ట్రైన్ సాధన, జాతీయ రహదారి సమాంతర కారిడార్ అఖిలపక్ష పోరాట కమిటీ కన్వీనర్ ఆరుట్ల జానకిరెడ్డి,పెద్దిరెడ్డి రాజా,నిమ్మల శ్రీనివాస్ గౌడ్,రమణాచారి, చల్లమల్ల నరసింహ,డేవిడ్ కుమార్, వెలుగు వనిత, భూపతి రాములు, అఖిల్,తిరుమల అన్నపూర్ణ,కొత్తపల్లి రేణుక,నలుగురు జ్యోతి,ఎరుకచర్ల శోభారాణి, గండూరి శంకర్,సకినాల కృష్ణ,నేరెళ్ల మధు,కిరణ్, బత్తుల రమేష్,అయోధ్య,నాతి సవేందర్ తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్

లగ్జరీ కార్ల ప్రియులకు షాక్: జనవరి 1 నుంచి ఆడి కార్ల ధరల మోత



కొత్త ఏడాదిలో విలాసవంతమైన 'ఆడీ' కారు కొనాలని ప్లాన్ చేస్తున్నారా? అయితే కస్టమర్ల జేబులకు మరింత భారం పడనుంది. జర్మన్ లగ్జరీ కార్ల తయారీ దిగ్గజం 'ఆడీ ఇండియా' తమ కార్ల ధరలను 2 శాతం వరకు పెంచుతున్నట్లు మంగళవారం ప్రకటించింది. పెరిగిన ముడిసరకు ఖర్చులు, దీర్ఘకాలిక వ్యాపార మనుగడ దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ పెరిగిన కొత్త ధరలు 2027 జనవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ఆటోమొబైల్ రంగాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్న ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను తట్టుకునేందుకే ఈ స్వల్ప ధరల పెంపు చేపట్టినట్లు ఆడీ ఇండియా బ్రాండ్ డైరెక్టర్ బల్బీర్ సింగ్ ధిల్లాన్ స్పష్టం చేశారు. పెరిగిన వ్యయాలకు అనుగుణంగా గరిష్ఠంగా 2 శాతం వరకు ధరలను సవరిస్తున్నామని తెలిపారు. కస్టమర్లకు అందించే ప్రీమియం అనుభూతిలో ఎలాంటి రాజీ పడకుండా, బ్రాండ్‌పై నమ్మకాన్ని నిలబెట్టేందుకే ప్రాధాన్యం ఇస్తామని వివరించారు. దేశీయ ఆటోమొబైల్ రంగంలో తయారీ, నిర్వహణ ఖర్చులు తడిసిమోపెడవుతుండటంతో ఇతర దిగ్గజ సంస్థలు సైతం ఇప్పటికే బాదుడు మొదలుపెట్టాయి. దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి ఎంపిక చేసిన మోడళ్లపై సగటున 0.31 శాతం వరకు ధరలను పెంచింది. ఈ పెరిగిన రేట్లు నవంబర్ 22 నుంచే అమల్లోకి వచ్చాయి. 2026 సెప్టెంబర్‌లో కూడా మారుతి ఎంపిక చేసిన కార్లపై రూ.20 వేల వరకు పెంచింది.

రూ.2.75 లక్షలకే 500సీసీ బైక్ తెచ్చిన హోండా.. పూర్తి ఫీచర్లు ఇవే!



రాయల్ ఎన్‌ఫీల్డ్ పాత 500సీసీ క్లాసిక్ మోడళ్లు కనుమరుగైన తర్వాత ఆ సెగ్మెంట్‌లో ఏర్పడిన ఖాళీని భర్తీ చేస్తూ ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ హోండా సరికొత్త సంచలనానికి తెరతీసింది. సరికొత్త 'హోండా సీబీ500' బైక్‌ను భారత మార్కెట్లోకి విడుదల చేసింది. దీని ప్రారంభ ఎక్స్‌షోరూమ్ ధరను రూ.2.75 లక్షలుగా నిర్ణయించింది. భారీ ఎయిర్-కూల్డ్ సింగిల్ సిలిండర్ ఇంజిన్‌తో వస్తున్న ఈ మోటార్‌సైకిల్ మొత్తం మూడు వేరియంట్లలో లభించనుంది. ఇప్పటికే అధికారిక బుకింగ్స్ ప్రారంభం కాగా, 2026 చివరి నాటికి డెలివరీలు పూర్తి చేయాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ బైక్‌లో సరికొత్త 501సీసీ సింగిల్ సిలిండర్, ఎయిర్ అండ్ ఆయిల్-కూల్డ్ ఇంజిన్‌ను అమర్చారు. ఇది 5,250 ఆర్‌పీఎమ్ వద్ద 28 హెచ్‌పీ పవర్, 3,750 ఆర్‌పీఎమ్ వద్ద 43.3 ఎన్ఎమ్ గరిష్ఠ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ప్రస్తుతం దేశీయ విపణిలో హోండా నుంచి అందుబాటులోకి వచ్చిన అతిపెద్ద ఎయిర్-కూల్డ్ సింగిల్ సిలిండర్ బైక్ ఇదే కావడం విశేషం. స్లిప్-అండ్-అసిస్ట్ క్లచ్‌తో కూడిన 5-స్పీడ్ గేర్‌బాక్స్, ముందూ వెనుకా డ్యూయల్ డిస్క్ బ్రేకులు, డ్యూయల్ ఛానల్ ఏబీఎస్ వంటి భద్రతా ఫీచర్లు ఇందులో ఉన్నాయి. ముందు వైపు 19 అంగుళాల వీల్, వెనుక 17 అంగుళాల వీల్‌ను అమర్చారు. ముందు టెలిస్కోపిక్ ఫోర్క్, వెనుక వైపు ప్రీలోడ్ అడ్జస్టబుల్ గ్యాస్-ఛార్జ్డ్ ట్విన్ షాక్ అబ్జార్బర్లను సస్పెన్షన్ కోసం అందించారు. వేరియంట్ల విషయానికి వస్తే, బేస్ అల్లాయ్ మోడల్ ధర రూ.2.75 లక్షలుగా ఉంది. ఇది పెర్ల్ ఇగ్నియస్ బ్లాక్, పెర్ల్ డీప్ గ్రౌండ్ గ్రే రంగుల్లో లభిస్తుంది. క్రాస్-స్పోక్ ట్యూబ్‌లెస్ రిమ్స్‌తో వచ్చే మిడ్-స్పెక్ స్పోక్ వేరియంట్ ధర రూ.3 లక్షలుగా నిర్ణయించారు. ఇందులో రెబెల్ రెడ్ మెటాలిక్, మ్యాట్ స్టీల్ సిల్వర్ మెటాలిక్ రంగులు ఉన్నాయి. ఇక ప్రత్యేకమైన రంగులు, సరికొత్త గ్రాఫిక్స్‌తో వచ్చే టాప్-ఎండ్ వేరియంట్ ధర రూ.3.02 లక్షలు. ఇది స్ట్రైప్స్‌తో కూడిన సింగిల్ పెర్ల్ ఇగ్నియస్ బ్లాక్ కలర్‌లో లభించనుంది.

యాప్స్ ద్వారా లోన్ తీసుకుంటున్నారా? ఆర్బీఐ కొత్త నిబంధనలు.. అధిక ఛార్జీలకు చెక్



స్మార్ట్‌ఫోన్ ద్వారా క్షణాల్లో చేతికి అందుతున్న డిజిటల్ రుణాలపై నిఘా పెంచేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) నడుం బిగించింది. అదనపు రుసుములు, దాగి ఉండే ఛార్జీలు, బలవంతపు వసూళ్ల ముసుగులో కస్టమర్లను పీల్చిపిప్పి చేస్తున్న రుణ యాప్‌ల ఆగడాలకు అడ్డుకట్ట వేస్తూ కొత్త మార్గదర్శకాలను తీసుకొచ్చింది. బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలతో పాటు ఫిన్‌టెక్ ప్లాట్‌ఫామ్‌లు, సహకార బ్యాంకులు జారీ చేసే డిజిటల్ రుణాలకు సంబంధించి డీఫాల్ట్ లాస్ గ్యారెంటీ (డీఎల్‌జీ) పరిమితిని 5 శాతానికి పరిమితం చేస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది.తాజా నిబంధనల ప్రకారం.. రుణం మంజూరు చేసే సమయంలోనే వర్తించే వడ్డీ రేటు, ప్రాసెసింగ్ ఫీజులు, దాగి ఉండే ఇతర రుసుముల వివరాలను దరఖాస్తుదారులకు పారదర్శకంగా వెల్లడించాలి. రుణం రికవరీ లేదా చెల్లింపుల ప్రక్రియలో ఎలాంటి మధ్యవర్తులు, థర్డ్ పార్టీ వ్యక్తుల ప్రమేయం ఉండకూడదని స్పష్టం చేసింది. ఖాతాదారుల నుంచి వసూలు చేసే మొత్తాలు నేరుగా ఆయా బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థల ఖాతాల్లోకే చేరాలి. రుణగ్రహీతలు చెల్లింపులు చేయలేకపోయినప్పుడు సంస్థలు భరించే డిఫాల్ట్ లాస్ గ్యారెంటీ మొత్తం.. సంబంధిత లోన్ పోర్ట్‌ఫోలియోలో 5 శాతానికి మించరాదని ఆర్బీఐ పరిమితి విధించింది. ఈ గ్యారెంటీ మొత్తాన్ని నగదు, ఫిక్స్‌డ్ డిపాజిట్ లేదా బ్యాంక్ గ్యారెంటీ రూపంలోనే సమర్పించాల్సి ఉంటుంది. అదే సమయంలో, కస్టమర్ల అనుమతి లేకుండా వారి వ్యక్తిగత సమాచారాన్ని సేకరించరాదని తేల్చిచెప్పింది. కేవలం రుణానికి అవసరమైన వివరాలు మాత్రమే తీసుకోవాలని, అక్రమ వసూళ్లకు లేదా వేధింపులకు పాల్పడితే తీవ్ర చర్యలు తప్పవని హెచ్చరించింది.

టీమ్ ఇండియా సెలక్షన్, డిఫెన్సివ్ వ్యూహాలపై వెంకటేశ్ ప్రసాద్ తీవ్ర విమర్శలు



వెల్లింగ్టన్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టెస్టు డ్రాగా ముగియడంపై భారత మాజీ ఫాస్ట్ బౌలర్ వెంకటేశ్ ప్రసాద్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. జట్టు ఎంపికలో సరైన ప్రణాళిక లేకపోవడం, అతిగా డిఫెన్సివ్ వ్యూహాలను అనుసరించడం వల్లే భారత్‌కు విజయం దక్కలేదని బహిరంగంగా విమర్శించాడు. బేసిన్ రిజర్వ్ మైదానంలో జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ తొలి ఇన్నింగ్స్‌ను 720/9 వద్ద డిక్లేర్ చేసి తిరుగులేని ఆధిక్యాన్ని సాధించింది. అయితే, రెండో ఇన్నింగ్స్‌లో ప్రత్యర్థి జట్టును ఆలౌట్ చేయడంలో భారత బౌలర్లు విఫలమయ్యారు. చివరి రోజు ఆట మరో గంట మిగిలి ఉండగానే, న్యూజిలాండ్ 120 ఓవర్లలో 239/5 పరుగులు చేసిన దశలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మ్యాచ్‌ను డ్రాగా ముగించేందుకు అంగీకరించాడు. దీనిపై 'ఎక్స్' వేదికగా స్పందించిన వెంకటేశ్ ప్రసాద్, "శ్రీలంకలో రెండో టెస్టు మ్యాచ్, ఇప్పుడు ఇక్కడ గెలవలేకపోవడం తీవ్ర నిరాశ కలిగించింది. నా దృష్టిలో ఇది చాలా అనుచితమైన, డిఫెన్సివ్ వ్యూహం. ఇది డబ్ల్యూటీసీ ఫైనల్‌కు అర్హత సాధించే అవకాశాలను దెబ్బతీసే ప్రమాదం ఉంది. టాలెంట్ లేక కాదు, 20 వికెట్లు తీయడానికి తగిన జట్టు ఎంపిక లేకపోవడమే దీనికి కారణం" అని పేర్కొన్నాడు. ఈ మ్యాచ్‌లో రవీంద్ర జడేజా, మహ్మద్ సిరాజ్ వంటి కీలక ఆటగాళ్లను తప్పించి జస్ప్రీత్ బుమ్రా, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాశ్ దీప్, అన్షుల్ కంబోజ్‌లతో నలుగురు పేసర్ల వ్యూహాన్ని అమలు చేయడం చర్చనీయాంశమైంది. ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ ను స్పిన్నర్ కోటాలో తీసుకున్నారు. ఈ డ్రాతో భారత్ డబ్ల్యూటీసీ పాయింట్ల శాతం 51.52 నుంచి 50 శాతానికి పడిపోయి నాలుగో స్థానంలో నిలిచింది. ఇరు జట్ల మధ్య రెండో టెస్ట్ నవంబర్ 27 నుంచి క్రైస్ట్‌చర్చ్‌లోని హాగ్లీ ఓవల్‌లో ప్రారంభం కానుంది.

స్పోర్ట్స్

నా ఫేవరెట్ క్రికెటర్ నాన్న కాదు సెహ్వాగ్ కొడుకు ఆర్యవీర్ వ్యాఖ్యలు వైరల్



భారత మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ కుమారుడు ఆర్యవీర్ సెహ్వాగ్ సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం క్రీడా వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. తన ఆరాధ్య క్రికెటర్ తన తండ్రి వీరూ కాదని, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అని ఆర్యవీర్ స్పష్టం చేశాడు. మ్యాచ్ పరిస్థితులు, జట్టు అవసరాలకు తగినట్లుగా ఇన్నింగ్స్‌ను ఎలా నిర్మించాలో తాను కింగ్ కోహ్లీని చూసే నేర్చుకున్నానని తెలిపాడు.ఇన్‌స్టాగ్రామ్‌లో అభిమానులతో ముచ్చటించిన సందర్భంగా ఆర్యవీర్ ఈ విషయాలను వెల్లడించాడు. తాను తండ్రి నీడలో 'సెహ్వాగ్ 2.0' అనిపించుకోవడానికి రాలేదని, కేవలం ఆర్యవీర్ సెహ్వాగ్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకోవడమే లక్ష్యమని స్పష్టం చేశాడు. మరోవైపు, ఆర్యవీర్ బ్యాట్‌తోనూ తన ప్రతిభను నిరూపించుకుంటున్నాడు. ఇటీవల ముగిసిన అండర్-19 ఆసియా కప్ టోర్నీలో భారత్ ఛాంపియన్‌గా నిలవడంలో అతడు కీలక పాత్ర పోషించాడు. ఈ టోర్నీలో ఆడిన 5 మ్యాచ్‌ల్లో 90.25 సగటుతో ఒక సెంచరీ, మూడు హాఫ్ సెంచరీలతో ఏకంగా 361 పరుగులు చేసి 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచాడు. ముఖ్యంగా పాకిస్థాన్‌తో జరిగిన ఫైనల్లో 58 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మొదటి బంతి నుంచే ఎదురుదాడికి దిగకుండా, పిచ్ పరిస్థితులకు అనుగుణంగా నిలకడగా ఆడటం ఆర్యవీర్ ప్రత్యేకతగా కనిపిస్తోంది.

శాండ్‌పేపర్‌గేట్ వివాదం: కమిన్స్ ఐపీఎల్ ఆడతాడా? సహచర ఆటగాడి బిగ్ అప్‌డేట్!



సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్) అభిమానులకు అదిరిపోయే తీపి కబురు అందింది. ఐపీఎల్ 2027 సీజన్‌లో కెప్టెన్ ప్యాట్ కమిన్స్ బరిలోకి దిగడం దాదాపు ఖాయమైంది. ఆస్ట్రేలియా క్రికెట్‌లో శాండ్‌పేపర్‌గేట్ వివాదం మళ్లీ తెరపైకి రావడంతో కమిన్స్ ఆడటంపై తీవ్ర అనుమానాలు రేకెత్తాయి. అయితే వాటన్నింటికీ తెరదించుతూ కమిన్స్ రాకను ఓ ఎస్‌ఆర్‌హెచ్ సహచర ఆటగాడు ధ్రువీకరించాడు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో జరుగుతున్న ఐఎల్‌టీ20 టోర్నీలో ఆడుతున్న సదరు ఆటగాడు క్రిక్‌బజ్ ప్రతినిధితో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించాడు. కమిన్స్‌తో తాను స్వయంగా మాట్లాడానని, కనీసం సీజన్‌లోని కొన్ని మ్యాచ్‌లకైనా అతడు తప్పకుండా వస్తానని చెప్పాడని స్పష్టం చేశాడు.ఈసారి కమిన్స్ సేవలు ఎస్‌ఆర్‌హెచ్‌కు ఎంతో కీలకం కానున్నాయి. ఐపీఎల్ 2027 మినీ వేలానికి ముందే అతడిని ఫ్రాంచైజీ రూ.18 కోట్లకు రీటెయిన్ చేసుకుంది. గతేడాది ఐపీఎల్ 2026 సీజన్‌లో క్రికెట్ ఆస్ట్రేలియా అనుమతి ఆలస్యంగా రావడంతో కమిన్స్ కేవలం ఎనిమిది మ్యాచ్‌లకు మాత్రమే పరిమితమయ్యాడు. అతడి గైర్హాజరీలో ఇషాన్ కిషన్ జట్టు పగ్గాలు చేపట్టాల్సి వచ్చింది. అంతేకాదు రాబోయే సీజన్ నుంచి మిచెల్ స్టార్క్ పూర్తిగా తప్పుకోగా, వర్క్‌లోడ్ కారణంగా ట్రావిస్ హెడ్ కూడా ఐపీఎల్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాడు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కమిన్స్ జట్టుతో ఉండటం హైదరాబాద్‌కు కొండంత బలాన్ని ఇవ్వనుంది.ఆస్ట్రేలియాకు రాబోయే రోజుల్లో తీరికలేని అంతర్జాతీయ షెడ్యూల్ ఉంది. ఐపీఎల్ ప్రారంభానికి ముందే భారత్‌తో జరిగే ఐదు టెస్టులతో కలిపి ఆసీస్ మొత్తం తొమ్మిది టెస్టులు ఆడనుంది. ఆ తర్వాత జూన్ నుంచి ఆగస్టు వరకు ఇంగ్లండ్‌తో ప్రతిష్ఠాత్మక యాషెస్ సిరీస్ జరగనుంది. దీంతో ఆసీస్ బోర్డు వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ నిబంధనల దృష్ట్యా కమిన్స్ సీజన్ మొత్తానికి అందుబాటులో ఉండకపోవచ్చు. అయినప్పటికీ మెజారిటీ మ్యాచ్‌లకు అతడు కెప్టెన్‌గా అందుబాటులో ఉంటాడని యాజమాన్యం ధీమాతో ఉంది. కమిన్స్ సారథ్యంలోనే 2024లో ఎస్‌ఆర్‌హెచ్ ఫైనల్ చేరిన సంగతి తెలిసిందే. కాగా ఐపీఎల్ 2027 మినీ వేలం డిసెంబర్ 16న గోవా వేదికగా జరగనుంది.

హిజాబ్ లేకుండా సంగీత ప్రదర్శన
ఇరాన్ సింగర్, ఆమె బృందానికి కొరడా దెబ్బలు



ఇరాన్‌లో మహిళల హక్కులు, భావప్రకటనా స్వేచ్ఛపై ప్రభుత్వ కఠిన వైఖరిని మరోసారి చాటిచెప్పే ఘటన వెలుగులోకి వచ్చింది. హిజాబ్ ధరించకుండా సంగీత ప్రదర్శన ఇచ్చారన్న ఆరోపణలపై ప్రముఖ గాయని పరస్తూ అహ్మదీ, ఆమె బృందంలోని నలుగురు సభ్యులకు ఇరాన్ ప్రభుత్వం 74 కొరడా దెబ్బల శిక్ష అమలు చేసింది. నవంబర్ 23న ఈ శిక్షను అమలు చేసినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ ఘటన ఇరాన్‌లో కళాకారులపై జరుగుతున్న అణచివేతకు అద్దం పడుతోంది. 2024 డిసెంబర్‌లో ఇరాన్‌లోని ఖోమ్ నగరంలో పరస్తూ అహ్మదీ, తన బృందంతో కలిసి ఓ సంగీత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ సమయంలో ఆమె హిజాబ్ ధరించలేదు. ఆ ప్రదర్శనకు ప్రేక్షకులు ఎవరూ లేనప్పటికీ, ఆ వీడియోను యూట్యూబ్‌లో పోస్ట్ చేయడంతో అది క్షణాల్లో వైరల్‌గా మారి మిలియన్ల కొద్దీ వ్యూస్ సాధించింది. ఈ వీడియో ప్రభుత్వ దృష్టికి వెళ్లడంతో అధికారులు వారిపై కేసు నమోదు చేశారు. విచారణ చేపట్టిన ఇరాన్ న్యాయస్థానం, పరస్తూ అహ్మదీతో పాటు ఆమె బృందంలోని నలుగురు పురుష సంగీతకారులను దోషులుగా తేల్చింది. ప్రతి ఒక్కరికీ 74 కొరడా దెబ్బలు విధించడంతో పాటు, రెండేళ్ల పాటు విదేశాలకు వెళ్లకుండా ప్రయాణాలపై నిషేధం విధించింది. అలాగే, వారు ఎలాంటి సంగీత, కళా సంబంధిత కార్యకలాపాల్లో పాల్గొనరాదని కఠిన ఆంక్షలు విధిస్తూ తీర్పు ఇచ్చింది. కోర్టు ఆదేశాల మేరకు నవంబర్ 23న ఈ శిక్షను అమలు చేశారు. 2022లో హిజాబ్ నిబంధనలు ఉల్లంఘించిందన్న ఆరోపణలతో అరెస్టయిన మహ్సా అమిని పోలీసు కస్టడీలో మరణించినప్పటి నుంచి ఇరాన్‌లో మహిళల హక్కులు, వ్యక్తిగత స్వేచ్ఛ కోసం దేశవ్యాప్తంగా, అంతర్జాతీయంగా తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గాయని పరస్తూ అహ్మదీకి విధించిన శిక్షతో ఈ అంశం మరోసారి ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

'రామాయణ' వసూళ్ల సునామీ.. 19 రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ.1,700 కోట్లు దాటిన కలెక్షన్లు

భారతీయ సినిమా గర్వించదగ్గ చిత్రంగా నిలిచిన 'రామాయణ: పార్ట్ 1' బాక్సాఫీస్ వద్ద తన జైత్రయాత్రను కొనసాగిస్తోంది. విడుదలైన 19వ రోజుకే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 1,700 కోట్ల గ్రాస్ వసూళ్ల మైలురాయిని అధిగమించి చరిత్ర సృష్టించింది. రణ్‌బీర్ కపూర్, యశ్‌ల అద్భుత నటనతో తెరకెక్కిన ఈ సినిమా, కలెక్షన్ల పరంగా కొత్త రికార్డులను నెలకొల్పుతోంది. అయితే, మూడో సోమవారం రోజున వసూళ్లలో కాస్త తగ్గుదల కనిపించింది.ట్రేడ్ వర్గాల లెక్కల ప్రకారం.. 'రామాయణ: పార్ట్ 1' చిత్రం విడుదలైన 19వ రోజు (మూడో సోమవారం) అన్ని భాషల్లో కలిపి రూ. 12.70 కోట్లు నెట్ వసూలు చేసింది. అంతకుముందు ఆదివారం రూ. 35.60 కోట్లు రాబట్టగా, సోమవారం నాటికి 64.3 శాతం తగ్గుదల నమోదైంది. అయినప్పటికీ, ఈ చిత్రం మరో భారీ మైలురాయికి అత్యంత చేరువలో ఉంది. భారత్‌లో ఇప్పటివరకు రూ. 955.45 కోట్ల నెట్ వసూళ్లు సాధించిన ఈ సినిమా, వెయ్యి కోట్ల క్లబ్‌లో చేరడానికి కేవలం రూ. 44.55 కోట్లు దూరంలో ఉంది. ఇండియాలో గ్రాస్ వసూళ్లు రూ. 1,141.65 కోట్లకు చేరగా, ఓవర్సీస్ నుంచి రూ. 563 కోట్లు రాబట్టింది. దీంతో మొత్తం ప్రపంచవ్యాప్త గ్రాస్ కలెక్షన్ రూ. 1,704.65 కోట్లకు చేరింది. 19వ రోజు వసూళ్ల వివరాల్లోకి వెళితే.. హిందీ వెర్షన్ అత్యధికంగా రూ. 9.25 కోట్లతో అగ్రస్థానంలో నిలిచింది. ఆ తర్వాత మలయాళం రూ. 1.50 కోట్లు, కన్నడ రూ. 85 లక్షలు, తమిళం రూ. 80 లక్షలు, తెలుగు వెర్షన్ రూ. 30 లక్షలు వసూలు చేశాయి. వీక్ డేస్‌లో నెమ్మదించినా, మూడో వారాంతంలో మళ్లీ పుంజుకుని భారీ వసూళ్లను నమోదు చేయడం విశేషం.నితేష్ తివారీ దర్శకత్వంలో రెండు భాగాలుగా తెరకెక్కిన ఈ ఇతిహాస గాథలో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయి పల్లవి సీతాదేవిగా, కేజీఎఫ్ స్టార్ యశ్ రావణుడిగా నటించారు. వీరితో పాటు రవి దూబే లక్ష్మణుడిగా, రకుల్ ప్రీత్ సింగ్ శూర్పణఖగా, లారా దత్తా కైకేయిగా, అరుణ్ గోవిల్ దశరథుడిగా, కాజల్ అగర్వాల్ మండోదరిగా కీలక పాత్రలు పోషించారు.





'ఆలోచన' ట్రైలర్‌ను విడుదల చేసిన చిరంజీవి.. కీలక పాత్రలో సుధాకర్ తనయుడు బెన్నీ

వృద్ధాప్య సమస్యలు, కుటుంబ సంబంధాలు, పెద్దల మనోభావాల నేపథ్యంతో తెరకెక్కిన సరికొత్త తెలుగు చిత్రం 'ఆలోచన'. ఈ సినిమా అధికారిక థియేట్రికల్ ట్రైలర్‌ను మెగాస్టార్ చిరంజీవి నేడు విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర బృందానికి ఆయన శుభాకాంక్షలు తెలుపుతూ సినిమా మంచి విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఆలోచన చిత్రంలో సీనియర్ నటుడు సుధాకర్ తనయుడు బెన్నీ కీలక పాత్ర పోషిస్తుండడం విశేషం. ఈ చిత్రానికి సురేందర్ చాచా దర్శకత్వం వహించగా, ప్రదీప్ కుమార్ మరియు శ్రీనివాస్ గుండబోయిన సంయుక్తంగా నిర్మించారు. వియాన్ ఎస్.ఎ. సంగీతం సమకూర్చారు. సీనియర్ నటులు జి.వి. నారాయణరావు, నరసింహరాజు, ప్రసాద్ బాబు, మహర్షి రాఘవ, జయలలిత తదితరులు ప్రధాన పాత్రల్లో నటించారు. ట్రైలర్ ఆద్యంతం కుటుంబ అనుబంధాలు, నేటి సమాజంలో వృద్ధులు ఎదుర్కొంటున్న మానసిక సంఘర్షణలను హృద్యంగా ఆవిష్కరించినట్లు కనిపిస్తోంది. ఈ సినిమాకు సెన్సార్ బోర్డు 'యు/ఎ' (ఖ/ూ) సర్టిఫికెట్ మంజూరు చేసింది. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకున్న 'ఆలోచన' చిత్రం నవంబర్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది.



'ఇది నా అడ్డా' అంటున్న చిరంజీవి
ఆసక్తికరంగా 'మెగావర్స్' టాక్ షో ప్రోమో!



దాదాపు ఐదు దశాబ్దాల పాటు వెండితెరపై ప్రేక్షకులను అలరిస్తున్న మెగాస్టార్ చిరంజీవి, ఇప్పుడు సరికొత్త అవతారంలోకి మారుతున్నారు. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'నెట్‌ఫ్లిక్స్' కోసం ఆయన ఒక టాక్ షోకు హోస్ట్‌గా వ్యవహరించనున్నారు. 'చిరంజీవి'స్ మెగావర్స్' పేరుతో రానున్న ఈ షోకు సంబంధించిన ఆసక్తికరమైన ప్రోమోను నెట్‌ఫ్లిక్స్ నేడు విడుదల చేసింది. 'ఇది నా అడ్డా' అంటూ చిరంజీవి తనదైన శైలిలో చెప్పిన డైలాగ్ ఈ షోపై అంచనాలను పెంచుతోంది. ప్రోమోలో చిరంజీవి పేరులోని 'చీ' అక్షరం మిస్ అవ్వడం, ఆయన తదుపరి అడుగు (చీవక్ష్) 'నెట్‌ఫ్లిక్స్' అని చెప్పకనే చెప్పింది. ఈ షోలో చిరంజీవి మునుపెన్నడూ చూడని విధంగా సరదాగా, చమత్కారంగా కనిపిస్తారని తెలుస్తోంది. సినిమా, క్రీడలు, పాప్యులర్ కల్చర్‌కు చెందిన ప్రముఖులతో ఆయన ముచ్చటించనున్నారు. ఈ షోలో అతిథులుగా కమల్ హాసన్, నాగార్జున, ప్రభాస్, బ్రహ్మానందం, సందీప్ రెడ్డి వంగా, రవితేజ, నాని, బాబీ కొల్లి వంటి పలువురు స్టార్లు పాల్గొననున్నట్టు సమాచారం. గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్, ఆటమ్ మీడియా వెంచర్స్, సోల్ ప్రొడక్షన్ ఎల్ఎల్పీ సంస్థలు ఈ షోను నిర్మిస్తున్నాయి. నవంబర్ 30వ తేదీ సాయంత్రం 4:30 గంటల నుంచి 'చిరంజీవిస్ మెగావర్స్' నెట్‌ఫ్లిక్స్‌లో ప్రసారం కానుంది. మరోవైపు, సినిమాలతోనూ చిరంజీవి బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ఆయన మల్లిడి వశిష్ట దర్శకత్వంలో 'విశ్వంభర' చిత్రంతో పాటు బాబీ కొల్లి దర్శకత్వంలో 'కాకా' అనే మరో సినిమా చేస్తున్నారు. ఈ చిత్రం 2027 జనవరి 13న విడుదల కానుంది.



PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com